తెలుగు టెలివిజన్‌లో దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తూ, అనేక విజయవంతమైన షోలలో హోస్ట్‌గా నిలిచిన వ్యాఖ్యాత రవి కిరణ్ రాక్లే, అందరికీ సుపరిచితమైన పేరు **యాంకర్ రవి.**

తన కార్యక్రమ నిర్వాహణ సామర్థ్యం మరియు ఎనర్జీతో ప్రతి షో ని రక్తి కట్టించడం తన ప్రత్యేకత.

రవి కెరీర్ ప్రారంభం "సంథింగ్ స్పెషల్" షోతో, ఆ తరువాత పటాస్, ఢీ డాన్స్ షో, బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్, సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్, మొంది మొగుడు పెంకి పెళ్ళాం వంటి అనేక షోలతో బుల్లితెరపై తన ముద్రను వేసారు. ప్రస్తుతం ప్రసారంలో ఉన్న "తగ్గేదే లే" షో ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆయన, వ్యాఖ్యాతగా మాత్రమే కాకుండా, 2017లో విడుదలైన "ఇది మా ప్రేమ కథ" చిత్రంలో కథానాయకుడిగా వెండితెరకు పరిచయమయ్యారు.
అలాగే, బిగ్ బాస్ తెలుగు సీజన్ 5 లో పాల్గొని తన వ్యక్తిత్వంతో ప్రేక్షకులకు చేరువ అయ్యారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ Disney+ Hotstar ద్వారా IPL మరియు ICC World Cup వంటి ఈవెంట్లకు హోస్ట్‌గా వ్యవహరించారు.

రవి కేవలం స్టూడియోలకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా 500కి పైగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ ఈవెంట్లను నిర్వహించారు. అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లోని తెలుగు అసోసియేషన్ వేడుకలకు హోస్ట్‌గా నిలిచారు.

తెలుగు అసోసియేషన్ అఫ్ లండన్ ఉగాది వేడుకల సందర్భంలో ఆయన అతిథిగా విచ్చేయటం సంతోషకరం.

# SARAVANAA BHAVAN

(INDIAN VEGETARIAN RESTAURANT)

## Ilford




115 - 127 Cranbrook Road, Ilford IG1 4PU

Tel: 0208 911 8718

dosa



flavours



served

## East Ham




300, High Street North, East Ham E12 6SA

Tel: 0208 552 4677

Harrow - 403 Alexandra Avenue, Rayners Lane, Harrow - HA2 9SG. Tel: 0208 869 9966 Wembley - 22& 22A, Ealing Road, Wembley, Middlesex -HA0 4TL. Tel: 0208 900 8526

Southall - 97 South Road, Southall, Middlesex UB1 1SQ. Tel: 0208 843 0088 Tooting - 254 Upper Tooting Road, Tooting Broadway, London - SW17 0DN. Tel: 0208 355 3555

the taste of south india...

Indian Vegetarian Restaurant

a synergy of taste and quality across the globe ... every hour ... every day ...

**Website:** www.saravanabhavan.co.uk

**Email:** hsblondon@saravanabhavan.co.uk

**Website:** www.saravanabhavan.com

INDIA | U.A.E | U.S.A | U.K | CANADA | FRANCE | MALAYSIA | SINGAPORE | BAHRAIN | OMAN | QATAR | KUWAIT | GERMANY

SARAVANAA BHAVAN®
WORLD'S NO.1 INDIAN VEGETARIAN RESTAURANT CHAIN
6 BRANCHES IN THE UK

Vireka™ Group

Vireka™ Production

Vireka™ Events & Entertainment

Vireka™ Recruitment

Vireka™ Estates

PLATINUM LOUNGE
A BANQUETING VENUE IN ILFORD LONDON

Vireka™ Marketing

HOTEL COLOMBO

PARTY PARADISE DÉCOR
WHERE DREAMS COME TRUE



# రేలారే గంగా

తెలంగాణ జానపద స్వరం, మట్టి వాసనల స్వరయోధురాలు – **రేలారే గంగా**
తెలంగాణ నేలతల్లి గొంతుకగా, జానపద కళా వారసత్వాన్ని తన గాత్రంతో ప్రపంచవ్యాప్తం చేస్తున్న అరుదైన కళాకారిణి **రేలారే గంగా.**
నిజామాబాద్ జిల్లా ముల్లంగి గ్రామంలో పుట్టిన ఈమె, పల్లె పదాలనే ప్రాణవాయువుగా మలచుకొని, నేడు తెలుగు జానపద సంగీత ప్రపంచంలో ఒక తిరుగులేని శక్తిగా ఎదిగారు

## బాల్యం మరియు సంగీత ప్రస్థానం

చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన గంగా గారికి తల్లి పాడే జోలపాటలు, పొలాల్లో మహిళలు పాడే శ్రమజీవుల పాటలే తొలి సంగీత పాఠాలు. జానపదం ఆమెకు ఒక సబ్జెక్టు కాదు, అది ఆమె జీవన శైలి. తన గురువు **అష్ట గంగాధర్** గారి పర్యవేక్షణలో జానపద సంగీతంలోని లోతుపాతులను, లయను, ప్రదర్శన రీతులను నేర్చుకున్న గంగా, సంప్రదాయానికి ఆధునికతను జోడిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్నారు.

## కెరీర్ మైలురాళ్లు: 'రేలారే రేలారే' విజేతగా..

**గంగా** గారి జీవితాన్ని మలుపు తిప్పిన క్షణం **"రేలారే రేలారే"** (సీజన్ 1) **టైటిల్ విజేత**గా నిలవడం. ఈ వేదిక ద్వారా ఆమె గొంతు కోట్లాది మందికి చేరువైంది. ప్రఖ్యాత కవులు **గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ**ల ప్రశంసలతో పాటు, **మెగాస్టార్ చిరంజీవి, అక్కినేని నాగార్జున** వంటి సినీ దిగ్గజాల అభినందనలు అందుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనం.

## సామాజిక స్పృహ మరియు సాంస్కృతిక సేవ

సంగీతం గంగా గారికి కేవలం ప్రదర్శన మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత. తెలంగాణ ఉద్యమ కాలంలోనూ, సాంస్కృతిక వేడుకల్లోనూ ఆమె తన గొంతుకతో ప్రజల్లో చైతన్యాన్ని, ప్రాంతీయ గౌరవాన్ని నింపారు. ఆమె పాడిన:

* పుట్టమీద పాలపిట్ట..
* పాలగురాళ్ల పాదుల దిబ్బ పోచమ్మ గుళ్ళు..

వంటి పాటలు నేడు ప్రతి ఇంట్లో, ప్రతి పండగలో మారుమోగుతున్నాయి.

## అంతర్జాతీయ ఖ్యాతి మరియు విజన్

తెలంగాణ మట్టి వాసనను ఖండాంతరాలు దాటించిన ఘనత ఆమెది. అమెరికా వంటి విదేశీ వేదికలపై తెలుగు జానపద వైభవాన్ని చాటిచెప్పారు. అంతరించిపోతున్న గ్రామీణ బాణీలను, కథా రూపాలను కాపాడడమే తన జీవిత ఆశయమని ఆమె నమ్ముతారు. రాబోయే తరాలకు మన మూలాలను అందించాలనే తపనతో ఆమె నిరంతరం శ్రమిస్తున్నారు.

జానపదమే ఆమె ఊపిరి.. పాటలే ఆమె ప్రయాణం.
తెలంగాణ జానపద కళా వైభవానికి
**రేలారే గంగా** ఒక సజీవ సాక్ష్యం.




Your dream of owning a home in your homeland comes true with HDFC. Talk to us at our **Trafalgar Square office,** our expertise will help you to take the right decision and fulfill all your requirements of owning a home back in India.

HDFC
HOME LOANS
*apni jagah banao*

**403, Northumberland Avenue, Trafalgar Square, London - WC2N 5BW Tel: +44 (0) 20 7872 5542/45/47/62 Email: hdfclondon@hdfc.com**

Disclaimer: Please note that the contents herein are for informative purposes only for NRI's/PIO's/OCI's and do not constitute or purport to constitute any form of advice, recommendation or offer or invitation to offer or inducement or solicitation to buy or sell, or subscribe for any property/product/s and/or loan or financial activity by HDFC Ltd., London Branch and/or HDFC Ltd. having its Registered Office at Ramon House, HT Parekh Marg, 169, Backbay Reclamation, Churchgate, Mumbai 400 020, India. *Terms and conditions apply.* CIN:L70100MH1977PLC019916.

*NETWORK HDFC1651-15*

సాధనతో సాధ్యాలను చేరువ చేసుకుంటున్న

# శ్రీనిక మహతి



చిన్న వయసులోనే సంగీతంపై ఆసక్తి పెంచుకున్న శ్రీనిక మహతి, తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తిరుపతిలో గురువుల వద్ద శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించడం ప్రారంభించారు. అనంతరం కడపలో సాధనను కొనసాగిస్తూ ఎం.ఏ. మ్యూజిక్ పూర్తి చేసి, సంగీతంలో తన ప్రయాణానికి పటిష్ఠమైన పునాది వేసుకున్నారు.

ప్రస్తుతం హైదరాబాదులో నివసిస్తూ ఉదయం పూట సంగీత సాధనతో పాటు బోధనలోనూ పాల్గొంటూ, సాయంత్రం వేళల్లో సంగీత కచేరీల ద్వారా తన గాన ప్రతిభను అభివృద్ధి చేసుకుంటు న్నారు. వివిధ ప్రైవేట్ మరియు భక్తి ఆల్బమ్స్‌లో పాటలు పాడటంతో పాటు, లగ్గం సినిమాలో కూడా కొన్ని గీతాలకు స్వరం అందించడం ఆమె గాన ప్రయాణంలో మరో ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఈటీవీ లో ప్రసారమైన 'బొమ్మరిల్లు' సీరియల్‌లో ఐదు పాటలు పాడటం ఆమెకు మరింత పరిచయాన్ని తీసుకొచ్చింది. బోయకొండ గంగమ్మపై ఆలపించిన భక్తిగీతం శ్రోతల ఆదరణ పొందింది.

దేశంలోని వివిధ వేదికలపై అనేక స్టేజ్ ప్రదర్శనలు ఇస్తూ, ఇటీవల మస్కట్, మలేషియా, శ్రీలంక వంటి దేశాలలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని తన గానాన్ని అంతర్జాతీయ శ్రోతలకు పరిచయం చేస్తున్నారు.

"గాన సరస్వతి", "హంస అవార్డు 2024" వంటి గుర్తింపులు ఆమె సాధనకు ప్రోత్సాహంగా నిలిచాయి. తన సంగీత ప్రయాణంలో కుటుంబ సహకారం మరియు నిరంతర సాధన ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని శ్రీనిక మహతి పేర్కొంటున్నారు.

నిరంతర అభ్యాసం, క్రమశిక్షణ, గురువుల మార్గదర్శకత్వం — ఈ మూడు సూత్రాలతో సంగీతంలో తనదైన స్థానం సంపాదించుకునే దిశగా శ్రీనిక మహతి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

ఈ యువ గాయని మన TAL ఉగాది వేడుకకు రావడం మనకు ఎంతో సంతోషం, వీరి గాత్ర మాధుర్యంతో లండన్ తెలుగు వారిని ఆనందింపజేయడానికి వస్తున్న వీరికి TAL ఆహ్వానం.

# "TAL Life Time Achievement Award - 2026"

తెలుగు వారసత్వంతో ప్రపంచ వేదికపై

# లార్డ్ ఉదయ్ నాగరాజు

## స్ఫూర్తిదాయక ప్రయాణం




ప్రపంచంలోని అత్యంత పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థలలో ఒకటైన British Parliament లో సభ్యత్వం పొందడం సాధారణ విషయం కాదు. ఆ పార్లమెంట్‌లోని ఎగువ సభ అయిన House of Lords కు లైఫ్ పీర్‌గా నియమించబడటం అంటే — కేవలం వ్యక్తిగత విజయమే కాదు; సమాజ సేవ, ప్రజా నాయకత్వం, విధాన రూపకల్పనలో చేసిన దీర్ఘకాలిక కృషికి లభించే అత్యున్నత గౌరవాలలో ఒకటి.

2026 జనవరి 29న, బ్రిటన్ ప్రధాన మంత్రి Sir Keir Starmer సిఫార్సుతో, మహారాజు King Charles III ఆమోదంతో, తెలుగు నేల, ఉమ్మడి కరీంనగర్ జిల్లా, కోహెడ మండలం, శనిగరం గ్రామానికి చెందిన Uday Nagaraju గారిని లైఫ్ పీర్‌గా నియమించి — "Lord Nagaraju of Bloomsbury" అనే బిరుదుతో హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా అభినందించబడారు.

లైఫ్ పీర్‌హుడ్ అనేది వారసత్వ పదవి కాదు; ప్రజా జీవనంలో, పాలన, విద్య, విజ్ఞానం లేదా సామాజిక రంగాల్లో చేసిన దీర్ఘకాలిక సేవలకు గుర్తింపుగా మాత్రమే ఇది ప్రదానం చేయబడుతుంది. ఈ పదవితో, చట్టాలపై చర్చలు, సవరణలు మరియు విధానాల పరిశీలనలో నేరుగా భాగస్వామ్యం అయ్యే బాధ్యత కలుగుతుంది.

1979 ఆగస్టులో నిర్మలా దేవి మరియు హన్మంతరావు దంపతులకు మొదటి సంతానం గా జన్మించిన ఉదయ్ నాగరాజు గారు తెలుగు సంస్కృతిలో పెరిగి, వరంగల్ మరియు హైదరాబాద్ నగరాల్లో విద్యాభ్యాసం కొనసాగించారు. మహారాష్ట్రలోని రామ్టెక్‌లో కంప్యూటర్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, ఉన్నత విద్య కోసం యునైటెడ్ కింగ్డమ్ చేరుకున్నారు. భిన్నమైన భాష, సంస్కృతి, వాతావరణం వంటి సవాళ్లను తన సంకల్పబలం తో అధిగమిస్తూ విద్య, సేవ, నాయకత్వం అనే మార్గాలను సమన్వయంగా అనుసరించారు.

మహాత్మా గాంధీ విలువలతో ప్రేరణ పొందిన ఆయన Mahatma Gandhi Future Leaders Programme ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టారు. కృత్రిమ మేధ రంగంలో AI Policy Labs స్థాపించి పాలన, వ్యవసాయం, లింగ సమానత్వం వంటి రంగాల్లో విధానపరమైన పరిశోధనలు మరియు సాంకేతిక వినియోగంపై కృషి చేశారు.







University College London లో గెస్ట్ లెక్చరర్‌గా సేవలందిస్తూ, లండన్‌లో నిర్వహించబడుతున్న మహాత్మ గాంధీ ఫ్యూచర్ లీడర్స్ ప్రోగ్రామ్‌లో రాజకీయ శిక్షణ కోర్సుకు నేషనల్ లెవెల్ పొలిటికల్ అడ్వైజర్‌గా కూడా పనిచేశారు.

భారత సంతతికి చెందిన లైఫ్ పీర్‌లలో అతి పిన్న వయస్కుడిగా, అలాగే తెలుగు మాట్లాడే తొలి వ్యక్తిగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో స్థానం పొందడం ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరికీ గర్వకారణంగా నిలిచింది.

2026 ఫిబ్రవరి 10న జరిగిన ప్రమాణ స్వీకార వేడుకలో, భారతీయ సంప్రదాయాలను గౌరవిస్తూ భగవద్గీతపై చేతి పెట్టి ప్రమాణం చేశారు — ఇది భారతీయ నైతిక విలువలకు ప్రతీకగా నిలిచింది.

ఈ కృషి, సమర్పణ, మరియు సంకల్పం ఆయనను హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో సభ్యత్వానికి దారితీసింది. మూలాలను మరచిపోకుండా, కలలను వదులుకోకుండా ముందుకు సాగితే ప్రపంచం మనలను గుర్తిస్తుంది అనే సందేశాన్ని ఆయన జీవితం మనకు అందిస్తోంది. ఇది రాబోయే తరాలకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది.

కుటుంబం:

భార్య: Mohana Gouri (వరంగల్)

కుమార్తె: Arushi – విద్య, సంగీతం మరియు నృత్యంలో ప్రతిభావంతురాలు

యూకేలోని తెలుగు సమాజంతో ఆయన కొనసాగిస్తున్న అనుబంధం, ప్రజా జీవనంలో చేసిన సేవలు మరియు సాధించిన విశిష్ట విజయాలను గుర్తిస్తూ, Telugu Association of London (TAL) వారు **లార్డ్ ఉదయ్ నాగరాజు** గారిని అభినందిస్తూ, **"TAL Life Time Achievement Award - 2026"** తో సత్కరిస్తున్నారు.



SAKTHI
CASH & CARRY




# PREMIUM QUALITY

## ALWAYS FRESH

Maggi
FUDCO
TRS ASIA'S FINEST FOODS
Heera
AASHIRVAAD
Himalaya SINCE 1930
INDIA GATE
Pillsbury
Kurkure
Brooke Bond Cheers Your Senses
IDHAYAM
NESCAFÉ

Opening Hours

**Mon - Sun 9:00 am - 10:00 pm**

Call For Delivery Orders
**0203 876 7999**

Sakthi Cash & Carry
245-247 High Street North
Manor Park, London E12 6SJ

Sakthi Cash & Carry
639-643 Cranbrook Road
Gants Hill London IG2 6SX

www.sakthi.co.uk



# "Sakthi Suresh – The Strongest Pillar Behind TAL"

Mr. SureshKumar Murugesu Poopalasingha, affectionately known to all as **Sakthi Suresh**, is not just a supporter of the **Telugu Association of London (TAL)** — he is its strongest pillar and the undisputed top donor whose generosity remains unmatched.

From the very inception of TAL, when every step required courage and conviction, Sakthi Suresh stood firmly beside the Association. Though not of Telugu origin, he embraced the Telugu community with warmth and sincerity. He believed in the vision and consistently extended extraordinary financial support that gave TAL the strength and confidence to grow.

His contributions have been steady, heartfelt, and truly transformative. At crucial moments, his generosity provided stability and reassurance, enabling TAL to organise meaningful cultural programmes, do charitable activities, and preserve Telugu heritage in the United Kingdom with pride.

A respected entrepreneur, he runs **Sakthi Cash & Carry,** a well-known Indian grocery store in London where almost everything an Indian household needs is available under one roof. Beyond business success, what truly defines him is his gentle smile, humility, and quiet strength as a devoted family man.

In recognition of his unparalleled and unwavering support, **TAL proudly conferred Honorary Membership** upon him **in 2016 — a tribute** to a man whose generosity has become part of the Association's foundation.

**The Telugu Association of London (TAL)** wholeheartedly wishes **Mr. Sakthi Suresh** and his beloved family continued success, prosperity, good health, and happiness for many years to come.



Telugu Association of London (TAL)

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)

Telugu Association of London (TAL) is proud to honour
Mr. Suresh Kumar P (Sakthi & Swathi)
with TAL Honorary Membership
for his long standing services and support
and invites into TAL family.

Honoured on: Chair Person





DESI FRAMES
We Frame. You Shine
Desi Frames

# PHOTOGRAPHY

## AND VIDEOGRAPHY SERVICES

- Create Timeless Memories
- Cultural Events
- Birthday parties
- Social Media Management
- Wedding Photo & Videos
- Corporate Events

Desi Frames UK Ltd is dedicated to delivering exceptional photography experiences, and our team of talented photographers will work closely with you to ensure every moment is flawlessly captured.

07592028499 | 12 Cody Road, London, E16 4SR | hello@desiframes.co.uk



గోరటి వెంకన్న



# అమ్మా నీకు వందనాలు

అమ్మా నీకు వందనాలు తల్లి భారతమ్మ
మాయమ్మ నీకు వందనాలు తల్లి భారతమ్మ

ఉత్తరాన మంచుకొండ నెత్తికొప్పు బిల్ల నీకు
కన్యాకుమారి నీ కాళ్ళకున్న వెండిపట్టి
మేటిగుళ్ళు గోపురాలు మేనిసొమ్ములమ్మ నీకు
పారుతున్న జీవనదులు పట్టుచీరలమ్మ నీకు
పశ్చిమాన నీలగిరులు పరువాల నీ కురులు
తూర్పున పొడిసె పొద్దు అమ్మ నీకు నుదుటి బొట్టు
వందకోట్ల తల్లివమ్మ అమ్మ భారతమ్మ
నీకు వందనాలు చేతుమమ్మా తల్లి భారతమ్మ

సారమైన పంటభూమి ఆధునిక దేవళాలు
కడుపునిండ ఖనిజాలు కరిగిపోని వజ్రాలు
ఆలమంద సిరులధార తరిగిపోని పాలధార
అందమొలికె సాగరాలు అందనెత్తు శిఖరాలు
గంధమొలికె చందనాలు గాలికూగె పరిమళాలు
జ్ఞానధనుల కేతనాలు గానమునుల రూపకాలు
ఇన్ని గన్న తల్లివమ్మ అమ్మ భారతమ్మ
మా కన్నులొలికె వెన్నెలమ్మ అమ్మ భారతమ్మ

# పిట్టబతుకు ఎంతో హాయి



ఓ పుల్లా, ఓ పుడక, ఎండుగడ్డి, సిన్నకొమ్మ
సిట్టిగూడు పిట్టబతుకే ఎంతో హాయా
సిగురుటాకు వగరుపూత లేతపిందె తీపిపండొ
నోటికంది సింతలేక కునుకుతీసె పక్షి బ్రతుకే స్వర్గమోయి

పూటకుంటె అంతెసాలు రేపు ఎట్లనె ధ్యాసలేదు
లోభితనం ఎరుకలేదు దాసుకునెటి గుణం లేదు
నరులకున్న ఈర్ష్య లేదు మనసులో ఏ మాయలేదు

సీకటయితె వొదిగిపోయి వేకువనె నిదుర లేసి
గాలిలోన ఈదుకుంటు గగనమంచుల తడుముకుంట
కొండకోనల దాటుకుంటు కొమ్మరెమ్మల కొలువుదీరె

ఎల్లలోకాలన్ని దిరిగి ఎల్ల వింతలు కల్లజూసి
వుల్లమె వుల్లాసమొలుక వన్నెచిన్నెల వెన్నెలొలుక
సిన్నిగూటిలోనె పిట్ట పున్నమి కలలెన్నో కంటది

గోరువంక రామసిలుక పావురాయి పాలపిట్ట
నరుడు పెట్టిన పేర్లు తప్ప తనకు ఊరు పేరు లేదు
ఊరు పేరు ఉనికి కోసం ఈసమంత ఆరాటం లేదు

సదువునేర్పె సాలెలేదు దారిజూపె గురువు లేదు
ఎండ వానకు గొడుగులేదు వణుకు పుడితె వుడుకులేదు
అన్ని ఉన్నాయన్న నరుడు ఆశలోభం వెంటాడంగ
ఏదిలేని పిట్టచెంతకు జేరి జాతకం అడుగుతున్నడు




# వేమన కవిత్వం

## మనసును మేల్కొలిపే నిత్యజ్యోతి




### 1. వేమన పద్యాలు – సూటి మాటల్లో లోతైన ప్రపంచం

తెలుగు సాహిత్య చరిత్రలో వేమన పేరు వినగానే మనసుకు ముందుగా గుర్తుకు వచ్చేది – సూటి మాట, లోతైన భావం, సామాజిక చైతన్యం. ఆయన జీవించిన కాలం గురించి పండితుల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నా, ఆయన కవిత్వం మాత్రం కాలాతీతం. వేమన పద్యాలు **"వేమన శతకం"** పేరుతో ప్రసిద్ధి చెందాయి. ఇవి వేల సంఖ్యలో ఉన్నాయని చెప్పబడుతుంది. గ్రామీణ భాషలో, సులభమైన శైలిలో, కానీ అత్యంత లోతైన తాత్త్వికతతో ఆయన మనిషి స్వభావాన్ని, సమాజంలోని లోపాలను, మానవ సంబంధాల అసలైన విలువను అద్దంలా చూపించాడు. తెలుగు సాహిత్యంలో వేమన కవిత్వం సూటితనం, లోతైన తాత్త్వికత, సామాజిక చైతన్యం కలిసిన అరుదైన సంపదగా నిలిచింది, ఎందుకంటే ఆయన పద్యాలు కేవలం కవిత్వం కాదు—మనిషి జీవనాన్ని అర్థం చేసుకునే ఒక దిక్సూచి. ఆయన పద్యాలు కాలాన్ని దాటి నేటికీ మనసులను తాకుతున్నాయి. ఆయన పద్యాల్లో కనిపించే సహజత్వం, మాటలలోని చమత్కారం, భావాల లోతు—ఇవి అన్నీ కలిసి వేమనను ప్రజల కవిగా నిలబెట్టాయి.పండితులకే కాదు, చదువు లేని సాధారణ రైతుకూ ఆయన పద్యాలు అర్థమయ్యేలా ఉండటం ఆయన కవిత్వం యొక్క అసలు మహిమ.

వేమన కవిత్వం యొక్క అసలు శక్తి ఆయన భాషలోని సరళతలోనే ఉంది, ఎందుకంటే ఆయన పద్యాలు చదివితే పాఠశాల విద్య లేకున్నా అర్థం చేసుకునేలా ఉంటాయి. "దేవుడు లేడని చెప్పకు, దివ్యమగు నడతలేదని చెప్పు" అని ఆయన చెప్పినప్పుడు, దేవుడి ఉనికిని కాదు, మనిషి నడతలోని లోపాలను ప్రశ్నిస్తున్నాడు. చిన్న చిన్న పద్యాల్లోనే ఆయన ఒక జీవిత సత్యాన్ని, ఒక సామాజిక విమర్శను, ఒక నైతిక పాఠాన్ని, ఒక తాత్త్విక ప్రశ్నను అద్భుతంగా మిళితం చేస్తాడు. "పొగరు పొంగిన వానికి పొరపాటు తెలియదు" అని చెప్పినప్పుడు, అహంకారం మనిషిని ఎలా అంధుడిని చేస్తుందో స్పష్టమవుతుంది. ఆయన పద్యాల్లో కనిపించే లయ, పదాల ఎంపిక, గ్రామీణ పదజాలం— ఇవన్నీ ఆయన కవిత్వాన్ని ప్రజల మాటల మాదిరిగా సహజంగా వినిపించేలా చేస్తాయి. వేమన పద్యాలు చదివినప్పుడు పాఠకుడు కేవలం అర్థం చేసుకోవడమే కాదు, ఆలోచించడానికి కూడా ప్రేరేపించబడతాడు. ఈ సరళతే వేమనను శతాబ్దాల పాటు ప్రజల హృదయాల్లో నిలబెట్టింది. ఈ వ్యాసంలో వేమన కవిత్వంలోని ముఖ్యాంశాలు, కొన్ని ప్రసిద్ధ పద్యాల ఉదాహరణలు, వాటి సామాజిక-నైతిక సందేశం, చివరగా నేటి తరానికి వేమన ఎందుకు అవసరమో పరిశీలిద్దాం. ఈ సందర్భంలో వేమన చెప్పిన అత్యంత ప్రసిద్ధ పద్యం:

ఉప్పుకప్పురంబు నొక్క పోలిక నుండు|
చూడచూడ రుచులు జాడ వేరు|
పురుషులందు పుణ్యపురుషులు వేరయా|
విశ్వదాభిరామ వినుర వేమ|.

ఈ పద్యం వేమన పరిశీలనా శక్తికి అద్దం. ఉప్పు, కర్పూరం రెండూ తెల్లగా కనిపించినా రుచి వేరు. ఇదే విధంగా, మనుషులలో కూడా రూపం ఒకటే అయినా గుణాలు వేరు. నేటి ప్రపంచంలో మనం రూపం, హోదా, సంపద చూసి మనుషులను అంచనా వేస్తాం.

కానీ వేమన చెబుతున్నది — గుణమే అసలు విలువ. ఈ పద్యం నేటి యువతకు కూడా ఒక శాశ్వత పాఠం.

ఈ సరళతను మరింత స్పష్టంగా చూపించే పద్యం:

ఆత్మశుద్ధి లేని ఆచారమది యేల।
భాండశుద్ధి లేని పాకమది యేల।
చిత్తశుద్ధి లేని శివపూజలేలరా।
విశ్వదాభిరామ వినుర వేమ!

ఈ పద్యం వేమన భక్తి తాత్త్వికతను అద్భుతంగా ప్రతిబింబిస్తుంది. పూజలు, ఆచారాలు, వ్రతాలు — ఇవన్నీ మనసు శుద్ధితోనే విలువైనవి. బయట పూజలు చేసి లోపల అసూయ, లోభం, ద్వేషం ఉంటే ఆ పూజలన్నీ వ్యర్థమని ఆయన చెబుతాడు. నేటి కాలంలో కూడా భక్తి కన్నా భక్తి ప్రదర్శన ఎక్కువగా కనిపిస్తున్నప్పుడు, ఈ పద్యం మనకు ఒక అద్దం.

వేమన పద్యాల్లో కనిపించే లయ, పదాల ఎంపిక, గ్రామీణ పదజాలం— ఇవన్నీ ఆయన కవిత్వాన్ని ప్రజల మాటల మాదిరిగా సహజంగా వినిపించేలా చేస్తాయి. వేమన పద్యాలు చదివినప్పుడు పాఠకుడు కేవలం అర్థం చేసుకోవడమే కాదు, ఆలోచించడానికి కూడా ప్రేరేపించబడతాడు. ఈ సరళతే వేమనను శతాబ్దాల పాటు ప్రజల హృదయాల్లో నిలబెట్టింది.

## 2. వేమన ఎందుకు ఇప్పటికీ అవసరం – నడతను మార్చే నైతిక శక్తి

వేమన పద్యాలు సామాజిక విమర్శకు అద్దం పట్టినట్లుగా నిలుస్తాయి, ఎందుకంటే ఆయన కాలంలో ఉన్న కులవ్యవస్థ, అహంకారం, కపట భక్తి, దుర్వినియోగం, మూఢనమ్మకాలు—ఇవన్నీ ఆయన పద్యాల్లో తీవ్రంగా విమర్శించబడ్డాయి. మాటలతో భక్తి చూపి మనసులో మాయ దాచుకునే వారిని ఆయన "మాటలతో మోసము చేసి మానవుని నమ్మకమా?" అని ప్రశ్నించాడు. ఈ సందర్భంలో ఆయన చెప్పిన పద్యం:

నిందకుని నెత్తిన నిలువరించు కొనక।
తనను నిందించిన దోషముల నొప్పుకోక।
నింద నొసగువాడు నిజజ్ఞాని యగునురా।
విశ్వదాభిరామ వినుర వేమ!

ఈ పద్యం నేటి సోషల్ మీడియా యుగంలో మరింత ప్రాసంగికం. నిందను భరించడం, విమర్శను స్వీకరించడం, తనలోని లోపాలను గుర్తించడం — ఇవి వ్యక్తిత్వ వికాసానికి మూలాలు. వేమన చెప్పిన ఈ పద్యం మనిషిని అంతర్ముఖత వైపు నడిపిస్తుంది.

అలాగే, నైతికతపై ఆయన చెప్పిన మరో పద్యం:

పొట్టకూటి కోసం పొగడరాదు నీచుని।
చెట్టుకొమ్మ నమ్మి చెరువులో దిగక।
నట్టనడుమ మునిగెద వేమన చెప్పెనురా।
విశ్వదాభిరామ వినుర వేమ!

ప్రయోజనం కోసం నీచులను పొగడడం, విలువలను అమ్ముకోవడం, నైతికతను త్యజించడం — ఇవి సమాజాన్ని నాశనం చేస్తాయని వేమన హెచ్చరిస్తాడు. నేటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార ప్రపంచంలో ఈ పద్యం ఒక శాశ్వత హెచ్చరిక.

అన్యాయంగా సంపాదించిన ధనం గురించి ఆయన చెప్పిన పద్యం:

దొంగచాటుగా దోచిన దానమేమి ఫలించును।
బంగారు బిందెలో విషమున్నట్లు।
చెడ్డచేసి మేలుకొరుట వ్యర్థమురా।
విశ్వదాభిరామ వినుర వేమ!

ఈ పద్యం నేటి అవినీతి, అక్రమ సంపాదన, నైతిక పతనం వంటి సమస్యలకు అద్దం. బంగారు బిందెలో విషం ఉన్నట్లు, బయట మెరుపు ఉన్నా లోపల నాశనం దాగి ఉంటుందని ఆయన స్పష్టం చేస్తాడు.

అలాగే, మనిషిని అంచనా వేయడంలో జాగ్రత్తగా ఉండమని చెప్పే పద్యం:

కలిమి లేనివాడు కలవాడని నమ్మకు।
వలిమి లేనివాడు బలవాడని నమ్మకు।
గుణములేనివాడు గొప్పవాడనకుమా।
విశ్వదాభిరామ వినుర వేమ!

ఈ పద్యం నేటి ప్రపంచంలో అత్యంత అవసరం.
రూపం, హోదా, సంపద — ఇవి కాదు;
గుణమే అసలు విలువ.

## 3. ముగింపు – వేమన వెలిగించిన అంతర్ముఖ దీపం

వేమనను చదవడం అంటే కేవలం ఒక కవిని తెలుసుకోవడం కాదు—మనిషి జీవనాన్ని లోతుగా అర్థం చేసుకోవడం. ఆయన పద్యాలు శతాబ్దాల దూరంలో నిలబడి నేటి మనసులను ప్రశ్నిస్తాయి, కదిలిస్తాయి, మేల్కొలుపుతాయి.

ఈ సందర్భంలో ఆయన చెప్పిన శాశ్వత పద్యం:

పుట్టుకతో బ్రాహ్మణుడు కాదురా।
చేసిన కర్మలతో బ్రాహ్మణుడగును।
గుణమే గొప్పది గోత్రము కాదురా।
విశ్వదాభిరామ వినుర వేమ!

జన్మ కాదు — కర్మే మనిషిని గొప్పవాడిని చేస్తుందని ఆయన స్పష్టం చేస్తాడు.
గుణమే గొప్పది; గోత్రం కాదు.

ఈ బోధలు నేటి యువతకు అత్యంత అవసరం. వేగం పెరిగిన ప్రపంచంలో విలువలు తగ్గిపోతున్నప్పుడు, వేమన పద్యాలు ఒక నైతిక దిక్సూచి, ఒక అంతర్ముఖ అద్దం, ఒక జీవన పాఠశాల. ఆయన పద్యాలు చదివే ప్రతి యువకుడు తనలోని బలహీనతలను గుర్తిస్తాడు, తనలోని శక్తిని తెలుసుకుంటాడు, తనలోని మనిషిని మేల్కొలుపుతాడు. వేమనను తరతరాలకు అందించడం అంటే కేవలం సాహిత్య పరిరక్షణ కాదు— మన సమాజానికి ఒక నైతిక పునాది నిర్మించడం.

అందుకే **వేమన నిన్నటి కవి కాదు. నేటి మనసాక్షి, రేపటి మార్గదర్శి.**

ఆయన పద్యాలు మనలో వెలుగును వెలిగిస్తాయి, మన నడతను శుద్ధి చేస్తాయి, మన భవిష్యత్తును సరిదిద్దుతాయి.

వేమనను చదివే ప్రతి మనిషి—తనలో ఒక కొత్త మనిషిని కనుగొంటాడు.

## 4. వేమన చూపించిన నడత – కుటుంబం, సమాజం, నిజాయితీ

వేమన కవిత్వంలో నడతకు అత్యంత ప్రాధాన్యం ఉంది. కుటుంబం, సమాజం, సంబంధాలు — ఇవన్నీ నడతతోనే నిలబడతాయి.

మొదట కుటుంబం గురించి ఆయన చెప్పిన పద్యం:

తల్లి దండ్రుల యెడ తగు సేవ చేయక।
పల్లెలో పండితుడనుట వ్యర్థమురా।
ఇల్లెల్ల జ్ఞానం ఎరుగని వాడెవడురా।
విశ్వదాభిరామ వినుర వేమ!

తల్లిదండ్రుల సేవే మొదటి ధర్మం.
దానిని విస్మరించి పండితుడనుకోవడం వ్యర్థం.
"తల్లిదండ్రుల పాదాలే మొదటి తీర్థం" అనే లోకోక్తి ఈ భావాన్ని ప్రతిబింబిస్తుంది.

సమాజంలో నిజాయితీ గురించి ఆయన చెప్పిన పద్యం:

పగటి మాటలు పలికి రాత్రి వేరుచేయు।
మగవాడు మానవుడు కాదురా।
అగుపించు నీతి ఆచరించుమా।
విశ్వదాభిరామ వినుర వేమ!

మాటలు ఒకటి, పనులు వేరుగా ఉండే మనిషి నిజమైన మానవుడు కాదు.
"మాట నిలబెట్టే వాడే మనిషి" అనే లోకోక్తి ఈ భావానికి అద్దం.

కపటతపై ఆయన చెప్పిన పద్యం:

వేషములు ధరించి విరక్తుడనగునా।
లోపల కామక్రోధ లోభములు నుండగా।
మోసమిది జనుల మధ్యమందురా।
విశ్వదాభిరామ వినుర వేమ!

బయట విరక్తి వేషం వేసుకుని లోపల లోభం, కామం, క్రోధం దాచుకోవడం వేమన దృష్టిలో అత్యంత పెద్ద మోసం.
"బయట పులి, లోపల పిల్లి" అనే లోకోక్తి ఈ భావానికి సరైన ఉదాహరణ.

సమాజంలో నీచులను పొగడడం గురించి ఆయన చెప్పిన పద్యం:

పొట్టకూటి కోసం పొగడరాదు నీచుని|
చెట్టుకొమ్మ నమ్మి చెరువులో దిగక|
నట్టనడుమ మునిగెద వేమన చెప్పెనురా|
విశ్వదాభిరామ వినుర వేమ!

ప్రయోజనం కోసం నీచులను పొగడడం చివరికి మనల్ని ముంచేస్తుందని ఆయన హెచ్చరిస్తాడు.
"నీచుని నమ్మితే నీడ కూడా ద్రోహం చేస్తుంది" అనే లోకోక్తి ఈ భావాన్ని బలపరుస్తుంది.

చివరగా, వేమన తాత్త్వికతకు శిరోమణి అయిన పద్యం:

పుట్టుకతో బ్రాహ్మణుడు కాదురా|
చేసిన కర్మలతో బ్రాహ్మణుడగును|
గుణమే గొప్పది గోత్రము కాదురా|
విశ్వదాభిరామ వినుర వేమ!

జన్మ కాదు — కర్మే మనిషిని గొప్పవాడిని చేస్తుంది.
"జన్మ కాదు, నడతే మనిషిని నిలబెడుతుంది" అనే లోకోక్తి ఈ భావానికి అచ్చం సరిపోతుంది.

## 5. అంతర్ముఖ వికాసానికి వేమన మార్గదర్శనం

ప్రజాకవి యోగి వేమన గారి పద్యాలలో మనిషి అంతర్ముఖ జీవితం ప్రధాన అంశంగా కనిపిస్తుంది.

తన కోపమే తనకు శత్రువురా|
తన శాంతమే తనకు రక్షురా|
తన సంతోషమే స్వర్గమురా|
విశ్వదాభిరామ వినుర వేమ!

అనే పద్యం మనలోని ఆవేశం, అసహనం మనకే విఘాతం కలిగిస్తాయని హెచ్చరిస్తుంది.

అలాగే పరుల దోషము చూసి పరవశింపక|
తన దోషమును తొలగించు మానవుడా|
ఆత్మపరిశీలనే ఆధ్యాత్మిక మార్గము|
విశ్వదాభిరామ వినుర వేమ!

అనే బోధ మనల్ని ఆత్మపరిశీలన వైపు మళ్లిస్తుంది.
నేటి సమాజంలో ఇతరులను విమర్శించడం సులభమైపోయిన వేళ, తనను తాను సరిదిద్దుకోవడం ఎంత ముఖ్యమో వేమన స్పష్టంగా తెలియజేస్తారు. వ్యక్తిగత వికాసానికి శాంతి, సహనం, స్వీయ నియంత్రణ పునాదులు కావాలని ఈ పద్యాలు సూచిస్తాయి.

చెడ్డసంగతి చేరి చెడిపోవునురా|
మంచి సంగతితో మెరుగుపడునురా|
సత్సంగమే మానవుని శ్రీమంతము|
విశ్వదాభిరామ వినుర వేమ!

అనే పద్యం మన పరిసరాల ప్రభావాన్ని గుర్తు చేస్తుంది.
మనం ఎవరితో కలిసుంటామో, ఏ ఆలోచనలతో మెలుగుతామో మన వ్యక్తిత్వం అలాగే రూపుదిద్దుకుంటుంది. డిజిటల్ యుగంలో స్నేహితులు మాత్రమే కాదు, మనం అనుసరించే ఆలోచనలు, వేదికలు, సమాచారం కూడా మన స్వభావాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల సత్సంగతి, సద్బోధ, మంచి ప్రభావాలు మన జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తాయని వేమన సులభమైన భాషలో ఉపదేశిస్తారు.

మాటలకన్న మౌనమే మేలురా!
ఆచరణలే నిజమైన బోధురా!
కార్యమే మనిషిని కొలుచునురా!
విశ్వదాభిరామ వినుర వేమ!

మరియు

ధనమున్న వాడే ధన్యుడనుకొనక!
గుణమున్న వాడే గౌరవనీయుడు!
జ్ఞానముండగా జన్మం సార్థకము!
విశ్వదాభిరామ వినుర వేమ!

అనే పద్యాలు మనిషి విలువను కొలిచే ప్రమాణాలను తిరిగి ఆలోచించమంటాయి.
మాటలకన్నా ఆచరణ, సంపదకన్నా గుణం, జన్మకన్నా జ్ఞానం గొప్పవి అని వేమన సందేశం. నేటి పోటీ ప్రపంచంలో ధనం, ప్రతిష్ఠలే ముఖ్యమని భావించే మనస్తత్వానికి ఇది సమతుల్యతను నేర్పిస్తుంది. గుణం, జ్ఞానం, సదాచరణలే శాశ్వతమైన సంపదలు అని ఈ ఐదు పద్యాలు సమగ్రంగా బోధిస్తున్నాయి.

## 7. ముగింపు – వేమన చూపించిన జీవన దిక్సూచి

వేమనను చదవడం అంటే కేవలం ఒక కవిని తెలుసుకోవడం కాదు—మనిషి జీవనాన్ని లోతుగా అర్థం చేసుకోవడం.
ఆయన పద్యాలు శతాబ్దాల దూరంలో నిలబడి నేటి మనసులను ప్రశ్నిస్తాయి, కదిలిస్తాయి, మేల్కొలుపుతాయి.
"నడతే నరుడి గౌరవం" అని చెప్పిన వేమన, మనిషి విలువను జన్మలో కాదు, నడతలో వెతకమని నేర్పాడు.
"లోభి జీవితం లోకానికే భారము" అని చెప్పినప్పుడు, ధనం కాదు—ధర్మమే మనిషిని నిలబెడుతుందని గుర్తుచేశాడు.
"దివ్యమగు నడతలేదని చెప్పు" అని చెప్పినప్పుడు, భక్తి మాటల్లో కాదు, ప్రవర్తనలో ఉండాలని స్పష్టం చేశాడు.
ఈ బోధలు నేటి యువతకు అత్యంత అవసరం. వేగం పెరిగిన ప్రపంచంలో విలువలు తగ్గిపోతున్నప్పుడు,
వేమన పద్యాలు ఒక నైతిక దిక్సూచి, ఒక అంతర్ముఖ అద్దం, ఒక జీవన పాఠశాల.
ఆయన పద్యాలు చదివే ప్రతి యువకుడు తనలోని బలహీనతలను గుర్తిస్తాడు,
తనలోని శక్తిని తెలుసుకుంటాడు, తనలోని మనిషిని మేల్కొలుపుతాడు.
వేమనను తరతరాలకు అందించడం అంటే కేవలం సాహిత్య పరిరక్షణ కాదు—
మన సమాజానికి ఒక నైతిక పునాది నిర్మించడం.

## డా. నరసింహారెడ్డి ఊరిమిండి:

అందుకే వేమన నిన్నటి కవి కాదు. నేటి మనసాక్షి, రేపటి మార్గదర్శి.
ఆయన పద్యాలు మనలో వెలుగును వెలిగిస్తాయి, మన నడతను శుద్ధి చేస్తాయి, మన భవిష్యత్తును సరిదిద్దుతాయి.
వేమనను చదివే ప్రతి మనిషి—తనలో ఒక కొత్త మనిషిని కనుగొంటాడు.



నెల్లూరు జిల్లా పొంగూరులో జన్మించి, గత ముప్పై ఐదు సంవత్సరాలుగా డాలస్, టెక్సస్, యుఎస్సేలో నివసిస్తూ, టెలికం-ఐటీ రంగాల్లో మూడు దశాబ్దాలకుపైగా సేవలందిస్తూ, విద్యాబోధనపై ప్రేమతో రెండున్నర దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుడిగా కొనసాగుతున్నారు. తెలుగు భాషా-సాహిత్యాభిమాని అయిన ఆయన స్థానిక మాతృసంస్థ TANTEX అధ్యక్షుడిగా, అన్ని జాతీయ తెలుగు - తెలుగేతర సంస్థల్లో సేవలందించి, ఎస్పీబీ, ఏసుదాసు, సిరివెన్నెల వంటి మహనీయులతో సాహిత్య-సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. శంకర నేత్రాలయ యుఎస్సే పాలకమండలి సభ్యుడిగా వేల మంది కంటి శస్త్రచికిత్సలకు నిధులు సమకూర్చి, 'విద్యాధనం: నయనం ప్రధానం' వంటి రేడియో కార్యక్రమాలు ఏడు సంవత్సరాలుగా మరియు, "గానసుధ" రేడియోలో పదిహేనేళ్లుగా వ్యాఖ్యాతగా వైవిధ్యభరితమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం భారత విద్యాసంస్థల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస ప్రసంగాలు అందిస్తున్నారు. ఎలక్ట్రానిక్ ఇంజనీరింగులో బి.టెక్, ఎం.టెక్, పిహెచ్డి, ఫైనాన్సులో ఎంబీయే, మరియు ఉన్నత విద్యలో ఎంఎస్ పూర్తిచేసి తన ఐదవ పట్టా అందుకొన్నారు.

హైదరాబాద్‌కు చెందిన ఐటి ఇంజనీర్, స్వయంకృషితో ఎదిగిన ప్రతిభావంతుడైన చిత్రకారుడు. సృజనాత్మకతతో పాటు సాంకేతికతను సమన్వయపరుచుకుంటూ, అధికారిక శిక్షణ లేకుండానే తన అభిరుచి, పట్టుదలతో కళాజీవితాన్ని నిర్మించుకున్నాడు. విశ్వవిద్యాలయ స్థాయిలో అవార్డులు అందుకున్న ఆయన చిత్రాలలో కొన్ని Microsoft India నిర్వహించిన వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని కోవిడ్-19 బాధితులకు అందించడం ఆయనకు గర్వకారణం. **తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) పత్రిక 'మా తెలుగు-2026' ముఖచిత్రం** అందించినందుకు ధన్యవాదములు.

**వారు గీసిన మరిన్ని చిత్రముల పరిచయము**



## ఫణి ప్రసాద్ కాటం













# విజయం వెంట పరుగు

- ఎమ్బీయస్ ప్రసాద్ (mbsprasad@gmail.com)

ఈనాటి సమాజంలో విజయానికి ఉన్న ప్రాధాన్యత మరి దేనికీ లేదు. విజేత అనిపించుకోవాలని తాపత్రయం లేనివాడు కనబడడు. విజేతల స్వీయచరిత్రలు, జీవితచరిత్రలు హాట్ కేక్స్‌లా అమ్ముడుపోతాయి. వాళ్ల కథలు చదివి స్ఫూర్తి పొంది, వాళ్లలాగానే మనమూ విజయం సాధిస్తామని యువతీయువకులు కలలు కంటారు, తమకున్న కుటుంబపరిమితుల ద్వారా అలాటి విజయం సాధించలేకపోయామని మధ్యవయస్కులు నిట్టూర్పులు విడుస్తారు. పరాజితులైన వారి కథలు కూడా యీ స్థాయిలో ప్రాచుర్యం పొందితే మనుషులకు గెలుపు గురించి యింత చింత వుండేది కాదు.

తమ జీవితం మరీ అధ్వాన్నంగా లేదని ఊరడిల్లేవారు. కానీ పరాజితుల చరిత్రలు ఎవరూ రాయరు. భిన్నప్రయోగంలా 'ఫెయిల్యూర్ స్టోరీ' అని శీర్షిక నడిపినా చాలా కథనాల్లో నిజాయితీ కనబడదు. తాము నిజంగా ఫెయిల్ అయిన




ఘట్టాలను ప్రస్తావించకుండా నిర్మొగమాటంగా వుండడం, నిక్కచ్చిగా వ్యవహరించమే తమ ఫెయిల్యూర్ అని చెప్పుకుంటారు. లేదా 'నా భావాలను వ్యక్తీకరించడంలో, ఓటర్లను కన్విన్స్ చేయడంలో విఫలమయ్యాను' అంటారు తప్ప నేను తప్పు చేశాను, పొరపాటు పడ్డాను, నా అంచనాలు తప్పు - అని నిజాయితీగా రాయరు. కొంతమంది గడుసుగా ఫెయిల్యూర్ అని చెపుతూ దానిలోనూ తమ విజయాన్ని ప్రస్తావిస్తారు. ఇలా ఎటు చూసినా అందరూ విజయాన్ని గురించే మాట్లాడుతూ, విజయాన్నే కీర్తిస్తూ, విజేతలే మనుషులనీ, తక్కినవారి ఉనికి భూమికి భారమనే భావన కలిగిస్తూ వుండడంతో అందరూ విజయం వెంటే పరుగులు పెడుతున్నారు. దానికి అడ్డదార్లు వున్నాయేమో వెతుకుతున్నారు. అపజయం కలిగినా అది విజయానికి సోపానమని, ఈ సారి విఫలమయ్యాం కాబట్టి వచ్చేసారి సఫలం కావడం కచ్చితమని లెక్కలు వేస్తారు కానీ అసలు యిప్పటికైనా, ఎప్పటికైనా విజయం సాధించకపోతే ఏం? అని ఛస్తే అనుకోరు. జీవితమంతా విజయాన్ని వేటాడుతూనే గడిపేస్తారు.

**విజయం అంటే? -** విజయాన్ని ఏ విధంగా నిర్వచిస్తాం? 50 మంది వున్న క్లాసులో పరీక్షలు జరిగితే నూటికి 35 మార్కులు వచ్చినవారు విజయం సాధించినట్లు, అంతకంటె తక్కువ వచ్చినవారు ఫెయిలన్నట్లు పరిగణించేవారు. ఆ విధంగా హైస్కూలులో చదివేటప్పుడు క్లాసుకి ఐదారుగురు ఫెయిలవుతూ వుండేవారు. నూటికి 50 దాటితే సెకండ్ క్లాసు అనీ, 60 దాటితే ఫస్ట్ క్లాసు అని లెక్కవేసి మన్నించేవారు. అయితే యీ రోజుల్లో కొలబద్దను మార్చేశారు. ఒక విద్యార్థి నూటికి 70, 80 మార్కులు తెచ్చుకున్నా తలిదండ్రుల దృష్టిలో అతను పరాజితుడే. 90ల్లో వస్తేనే అతనికి గౌరవం. ప్రతీ క్లాసులో, ప్రతి సబ్జక్టులో ఫస్టు ర్యాంక్ వచ్చినవాడు విజేత.



తక్కినవాళ్లందరూ పరాజితులే అనే భావన బలపడింది. పదో తరగతి దగ్గర్నుంచి ప్రారంభమయ్యే యీ గుఱ్ఱపు పందెం ఎప్పటికీ మందగించదు. వేగం పెంచుకుంటూనే పోతుంది. ఫస్ట్ ర్యాంకు రాకపోయినా, ఫస్ట్ క్లాసు రాకపోయినా, అసలు ఏ క్లాసూ రాకుండా జస్ట్ పాస్ మాత్రమే అయినవాడు పనికి రానివాడేనా? వాడు అన్నిటా ఓడిపోయినట్లేనా? టీచరు ఒకేలా చెప్పినా విద్యార్థుల్లో అందరికీ ఒకేలా చదువు వచ్చేస్తుందన్న గ్యారంటీ లేదు. తమకు చదువు పెద్దగా అంటదని గుర్తించిన కొందరు ఏదో చోట గుమాస్తా ఉద్యోగం తమ లక్ష్యం అనుకునేవారు. ఇప్పుడు అందరి గమ్యం యింజనియరింగే! బియ్యేలు, బియస్సీలు చదివేవారి శాతం తగ్గిపోయింది. పిల్లలెవరైనా అది చదువుతామన్నా తల్లిదండ్రులు సిగ్గు పడుతున్నారు. పిల్లాణ్ని చావగొట్టి, చెవులుమూసి, డొనేషన్ కట్టి ఇంజనీరింగు కాలేజీలోకి నెడుతున్నారు. నిజానికి ఎకడమిక్ బ్రిలియన్స్ ఎంతవరకు పనికి వస్తుంది? ఎనిమిదో తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్‌లో చేరిపోయి, కోచింగ్ సెంటర్లో సీటు సంపాదించేసుకుని, ఐఐటీ పరీక్షల్లో నెగ్గేసి, సీటు సంపాదించుకున్నవాడు రెండో ఏడాది ఆత్మహత్య చేసుకుంటే దాని అర్థమేమిటి? అతను చదువులో విజేతే కానీ ఎమోషనల్‌గా పరాజితుడన్నట్లేగా? ఐఐటీ ఎంట్రన్సు పాసు కావడానికి పనికి వచ్చిన స్కిల్స్, చదవడానికి పనికి రానట్లేగా! చదువు విషయం బాగానే వున్నా ర్యాగింగ్ అనో, కులం పేర వేధించారనో, ప్రేమ అనో, ఉద్యమానికై త్యాగం అనో ఆత్మహత్య చేసుకుంటే అర్థమేమిటి? ఎమోషనల్ బాలన్సు మేన్‌టేన్ చేయడంలో విఫలమైనట్లేగా? మరి అతన్ని విజేత అనగలమా? పోనీ ఐఐటీ పూర్తి చేసి విదేశాలకు వెళ్లి స్థిరపడిపోయినవాణ్ని విజేత

అనగలమా? ప్రజాధనంతో చదువుకుని, తన టాలెంటును మాతృదేశానికి వినియోగించకుండా, తన స్వార్థం చూసుకున్నవాణ్ని మంచి పౌరుడు అనగలమా? ఆ విషయంలో అతను సాధించినది విజయమా?

**చదువు వేరు, ఉద్యోగం వేరు -** చదువులో ఎంతో బాగా రాణించినవాళ్లు ఉద్యోగంలో రాణిస్తారన్న గ్యారంటీ ఏమీ లేదు. ఎంత చదువున్నా ఉద్యోగిగా కావలసిన లక్షణాలు వేరే! బాగా చదవని వాళ్లు కూడా మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకుంటారు. నిజానికి ఓ మాదిరి తెలివితేటలున్న వాళ్లే ఉద్యోగాల్లో బాగా కుదురుకోగలరు. మరీ పెద్ద డిగ్రీలున్నవాళ్లు తమకు తగిన ఉద్యోగం రాలేదనో, తమ ప్రతిభకు యజమాని సరైన గుర్తింపు యివ్వటం లేదనో సణుగుతూ, వేరే ఉద్యోగానికై ప్రయత్నిస్తూ, యీ ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. మధ్యస్తంవారు దొరికిన దానితో తృప్తి పడి, తమ బాస్‌ను సంతోషపెట్టడానికి కష్టపడి పని చేస్తారు. ఒక ఉద్యోగికి తనకు సంబంధించిన జాబ్ నాలెడ్జ్ వుంటే చాలు. టైపిస్టుకి టైపు కొట్టడం వస్తే చాలు, రిసెప్షనిస్టుకు చక్కటి వాయిస్ వుండి, మర్యాదగా మెలగడం వస్తే చాలు. షేక్స్పియర్ గురించి, ఐన్‌స్టీన్ సిద్ధాంతం గురించి తెలిసినా అనవసరం. జాబ్ నాలెడ్జ్ లేకుండా జనరల్ నాలెడ్జ్ ఎంత వున్నా దండగ. పండితుడు-పడవవాడు కథ వినే వుంటారు. ఒక పండితుడు నావలో నది దాటుతున్నాడు. నీకు తర్కం తెలుసా? అని అడిగాడు పడవవాణ్ని. తెలియదు బాబయ్యా అంటే 'అయితే నీ జీవితంలో పావు వంతు దండగ' అన్నాడు. తర్వాత వ్యాకరణం కూడా తెలియదనగానే సగం జీవితం వృథా అన్నాడు. వేదాంతం గురించి అలా అనగానే మూడు వంతులు వేస్టు అన్నాడు. ఇంతలో నది పోటెత్తింది. నీళ్లు నావలోకి వచ్చేశాయి. అప్పుడు పడవవాడు తవఁరికి యీత తెలుసా? అని అడిగాడు. తెలియదు అన్నాడు పండితుడు వణుకుతూ. 'అయితే మీ జీవితంలో నాలుగు వంతులూ దండగే బాబయ్యా' అని చెప్పేసి, నావ నుంచి దూకేసి నదిలో యీదుకుంటూ వెళ్లిపోయాడు. నీతి ఏమిటంటే, నదిలో వున్నపుడు కావలసినది - ఈత రావడం, ఈశానోపనిషత్ భాష్యం కాదు. చదువెంత వున్నా ఉద్యోగంలో కావలసినది వినయం, ఒద్దిక, క్రమశిక్షణ. చదువులో విజేత కాలేకపోయినా అతడు ఉద్యోగిగా రాణిస్తాడేమో అని ఎందుకు అనుకోకూడదు?

**వ్యాపారంలో విజేతలు -** వ్యాపారం విషయానికి వస్తే యింకా ఎక్కువ గుణాలు కావాలి. ఓపిక, కష్టించే స్వభావం, ఒడిదుడుకులు తట్టుకోవడం, కస్టమర్లతో మర్యాదగా మెలగడం, భాగస్వాములతో నిజాయితీగా వర్తించడం, పనివారిని కూడగట్టుకోవడం, ఓర్పు, రేపు బాగుంటుందనే ఆశాభావం, ఒక్కో చోట ఔదార్యం, ఒక్కో చోట కాఠిన్యం.. యిలా ఎన్నో! ముఖ్యంగా పెట్టుబడి పెట్టేవారికి తన నిజాయితీపై, తన శ్రమపై నమ్మకం కలిగించగలగడం.

దానికి ఏ డిగ్రీలూ అక్కరలేదు. మాట నేర్పు వుంటే చాలు. వ్యాపారంలో విజయం సాధిస్తే ఏ మేరకైనా ఎదగవచ్చు. ఒక వ్యాపారం నుంచి మరో దానికి విస్తరించవచ్చు. వ్యాపారస్తులను కూడా రెండుగా చూడవచ్చు. తను మాత్రమే ఎదిగే



వ్యాపారాలు కొన్ని, తనతో పాటు మరో పదిమందికి బతుకు నిచ్చే వ్యాపారాలు కొన్ని, వేలాది, లక్షలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్త యింకా గొప్ప. అతనికి పైన చెప్పిన లక్షణాలన్నిటితో పాటు, అధికారులతో, స్థానిక నాయకులతో మెలిగే నేర్పు, యూనియన్ లీడర్లతో వేగే ఓర్పు, జాతీయ, అంతర్జాతీయ విషయాలు గమనించి వాటికి తగ్గట్టుగా ప్రణాళికలు రచించ గలిగే ముందుచూపు.. యిలా యింకా ఎన్నో లక్షణాలు కావాలి. ఇలా చేయగలిగిన ఉద్యోగి, వ్యాపారి, పారిశ్రామికవేత్త - వీరందరినీ స్కూలు లేదా కాలేజీ దశలో తెచ్చుకున్న మార్కులను చూసి వారిపై ఫెయిల్యూరు ముద్ర కొట్టినవారిని ఏమనాలి? వీళ్ల కంటె ముందు ఎనాలిసిస్ పరంగా, దూరదృష్టి పరంగా వాళ్లు ఫెయిలయ్యారు అనకూడదా?

**టెన్షన్లు, డిప్రెషన్లు -** స్కూల్లో వుండగా ఒక కుర్రవాడి మార్కులు చూసి 'వీడు జీవితంలో మరి పైకి రాడు' అని నిర్ధారించి, నువ్వెలా బతుకుతావురా? అడుక్కుని బతుకుతావులే అనుకున్నా భవిష్యత్తులో బిచ్చమెత్తుకోవడాన్ని నిషేధిస్తారట అంటూ తిట్టి, తాము బెంబేలు పడి, వాణ్ని టెన్షన్ పెట్టి మొత్తమందరూ కలిసి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయేవారికి కౌన్సిలింగ్ చేసేవారెవరు? ఎవరైనా చేయబోయినా వాళ్లు వింటారా? 'మీకేమండి, ఎన్నయినా చెప్తారు. మా వాడికి చదువురాక, ఉద్యోగం రాక, అమెరికా వెళ్లలేక, డాలర్లు పంపలేక, పిల్లలు పుట్టినపుడు మమ్మల్ని తీసుకెళ్లి తిప్పలేక సతమతమవుతూంటే బాధపడేది మేము. వాడు అడిగిన పుస్తకమల్లా కొనిచ్చాం. వాడి కోసం మేం కేబుల్ టీవీ కనక్షన్ పీకేశాం. వాడి పరీక్షలకు మేం రాత్రంతా మేలుకున్నాం. మా పేరంట్స్ మా మీద యింత శ్రద్ధ పెట్టి వుంటే, నాకావేళ గ్లోబు కొనిపెట్టి వుంటే, స్కూలు ఎక్స్‌కర్షన్‌కు పంపి వుంటే నేను కలక్టర్నయ్యేవాణ్ని. అందుకే మేం కడుపు కట్టుకుని, పిల్లలకు అన్నీ చేసి పెడుతున్నాం. రోజంతా స్కూల్లోనో, ట్యూషన్లోనో వుండేట్లా ఏర్పాటు చేశాం. తక్కినవాళ్ల కంటె ఏమీ తక్కువ చేయలేదు. అయినా ఎందుకీ తక్కువ మార్కులు? దేవుడున్నాడా? ఉంటే ఏం చేస్తున్నాడు?' అని ఆవేశపడతారు. నిజానికి టెన్తో, ఇంటరో చదివేనాటికి మొత్తం జీవితంలో ఐదో వంతు కాలమే చూసినట్లు, తక్కిన కాలం ఎలా గడుస్తుందో

చూడకుండానే తీర్మానించడం, నిరుత్సాహ పరచడం ఎంత తప్పు? దేవుణ్ని నమ్మేవాళ్లు ఆయన నిరర్ధకమైనదేదీ సృష్టించడన్న విషయం అర్థం చేసుకోరా?

ఉదాహరణకి, దోమను మనం హీనంగా చూడవచ్చు, దాన్ని సృష్టించడం అనవసరం అనుకోవచ్చు. కానీ అది కప్పకో, బల్లికో ఆహారం అవుతోంది కదా! డాక్టర్లకు, ఫార్మా ఇండస్ట్రీకి, మస్కిటో రిపెల్లర్స్‌కు భుక్తి పెడుతోంది కదా! ప్రతీ మనిషి పుట్టుకకు ఏదో ఒక ప్రయోజనం వుంటుంది. అది వెంటనే బయటపడవచ్చు, కొంతకాలం ఆగి కనబడవచ్చు. బద్ధకంగా బతుకుతూ వీడిది దండగబతుకురా అనుకున్నవాడు సైతం ఒక మహానుభావుడు పుట్టడానికి కారకుడు కావచ్చు. అందువలన సృష్టిలో ఏ ప్రాణినీ నిరసించడం, చిన్నచూపు చూడడం తగదు. ముఖ్యంగా నైపుణ్యపరంగా, సంస్కారపరంగా ఉత్కృష్టమైన మనుష జన్మ ఎత్తినవాణ్ని పనికిమాలిన వాడని, పరాజితుడని తీసిపారేయడం తగదు.



**విజయం వ్యక్తిగతమా? -** ఏదైనా విజయాన్ని విశ్లేషించినపుడు అనేక అంశాలు తడతాయి. సాధారణంగా విజేత అని మనం ఒకడిని కీర్తిస్తాం. దాంతో వాడు భుజాలు ఎగరేస్తాడు. కానీ విజేత కావడం ఒక్కడి వలన అవుతుందా? ఎన్ని అంశాలు సహకరించాలి? నువ్వు గొప్పవాడివనుకుందాం. ముందుగా పరిగణించవలసినది - నీ కుటుంబనేపథ్యం, నువ్వు పెరిగిన వాతావరణం. ఎందుకంటే నువ్వు స్వయంభువువి కావు, నీలో నీ పూర్వీకుల అవశేషాలున్నాయి. నీ అందం చూసి కూడా నువ్వు గర్వించనక్కరలేదు. అది మీ అమ్మానాన్నల నుంచి, తాతల నుంచి వచ్చినది. నీ ముక్కు, నీ పలువరస, నీ కళ్లలో మెరుపు, నీ రంగు, నీ ఎత్తు, నీ మాట తీరు .. అన్నీ అటు ఏడు తరాలు, యిటు ఏడుతరాలుగా మోసుకుంటూ వస్తున్న జీన్స్ సమకూర్చినవే. నీ మేధస్సూ, పనిలో సులువు, శారీరక దారుఢ్యం, శ్రమకోర్చే తత్వం, కోపం, శాంతం.. అన్నీ దిగుమతి సరుకే. ఏదీ ఒరిజినల్ కాదు.

ఇక నీ అభివృద్ధికి లేదా నీ వెనుకబాటు తనానికి, నువ్వు పెరిగిన ప్రాంతం శీతోష్ణస్థితి, నేల సారవంతత, నీటి వసతి, విద్యుత్ సరఫరా, చుట్టూ సమాజంలో శాంతిభద్రతలు.. యివన్నీ కారణాలే. అది ఏ సౌకర్యం లేని గ్రామీణ ప్రాంతమా, సకల సౌకర్యాలున్న నగరప్రాంతమా? అనేది కూడా పరిగణించాల్సిన అంశమే. నీ రాష్ట్రప్రభుత్వం సరైన రోడ్డు వేస్తే, స్కూలు



పెడితే, దానిలో ఉపాధ్యాయులను టైముకి వచ్చేట్లు చేస్తే, వాళ్లకు జీతాలు యిస్తే అప్పుడు నీకు నాలుగు అక్షరాలు అబ్బుతాయి. లేకపోతే ఎంత తెలివితేటలున్నా గురువు లేక వెలికి రావు. అందుచేత నీ విజయం నీ ఒక్కడిదే కాదు. అది టీము వర్కు. తెలిసో, తెలియకో ఎందరో చేతులు వేస్తేనే నీకు విజయం సిద్ధించింది. సౌకర్యాలన్నీ సమానంగానే సమకూరినా ఫలాలు అందరూ సమానంగా అందుకోలేరు. దక్కినదానికి స్వయంకృషితో మెరుగులు దిద్దుకోవాలి. ఆ మెరుపులు కూడా ఒకే రకమైన కాంతులు వెదజల్లవు. స్వయంకృషితో పైకి వచ్చినవాడు సైతం కృషి చేసేందుకు ప్రోత్సహించినవారికి, దోహదపడినవారికి కృతజ్ఞుడిగా వుంటూ విజయానికి తనొక్కడే కర్త అనుకోకూడదు.

**విజయం ఆనందాన్ని యిస్తుందా? -** ఏ పని చేసినా అల్టిమేట్‌గా మనకు కావలసినది ఆనందమే. విజయం ఆనందాన్ని కలిగిస్తుంది కాబట్టి, పరాజయం బాధ కలిగిస్తుంది కాబట్టి మనం విజయాన్ని ఆరాధిస్తాం, అన్వేషిస్తాం. అయితే ఏది విజయం? ఏది పరాజయం? ఈనాటి విజయం రేపటి పరాజయంగా తర్జుమా కావచ్చు. ఎన్నికలలో పార్టీ టిక్కెట్టు కోసం మరొకడితో పోటీ పడి మీరు సాధించారు. అది విజయమని మురిశారు. తీరా చూస్తే ఎన్నికలలో ఓడిపోయారు. మీపై నెగ్గిన ఎదుటి పార్టీవాడూ విజయం అనుకోవడం లేదు. ఎందుకంటే రాష్ట్రం మొత్తం మీద చూస్తే వాళ్ల పార్టీ ఓడి, మీ పార్టీ నెగ్గింది. సీటు గెలిచినా ఏం లాభం అని అతను కృంగిపోయాడు. ఏ ఫీలింగూ శాశ్వతం కాదు. పది కోట్ల టర్నోవరు సాధించడమే విజయం అనుకున్నవాడికి ఆ లక్ష్యం సాధించాక అది విజయంగా తోచడం మానేస్తుంది. ఎవడైనా సాధించగలడిది, వంద కోట్ల టర్నోవరు సాధించిననాడే విజేత అనుకుంటాడు. అలా విజయం వెంట పరుగు ఎప్పటికీ ఆగదు.



విజయాన్ని మనం మెటీరియలస్టిక్‌గా చూడడంతోనే ఆ యిబ్బంది వస్తుంది. ఆ దృక్పథం కరక్టేనా? మీ జాతకంలో ఫలానా టైముకి ఐశ్వర్యం కలుగుతుంది అని వుంటుంది. డబ్బులు, స్థిరాస్తులు వస్తాయనుకుంటాం. అవేమీ రాకపోవడంతో జ్యోతిష్కుడికి చూపించుకుంటే 'మీరూ, మీ కుటుంబం సుఖసంతోషాలతో ఉన్నారు కదా, మీరు ఆరోగ్యంగా వుంటూ యితరులకు సాయపడుతున్నారు కదా, అదే ఐశ్వర్యం' అని వివరిస్తాడు. అది మీకు నచ్చదు. వృద్ధాప్యం వచ్చాకనే ఆరోగ్యం విలువ, ఆనందం విలువ తెలిసివస్తాయి. ఒక్కొక్కరిది ఒక్కో రకమైన ఐశ్వర్యం, విజయం. ఎంత సంపాదించినా ఆనందం లేకపోతే ఏం లాభం?

పాతకాలం కథ వుంది. రాజుగారికి సుస్తీ చేసింది. వైద్యులకు కారణం తెలియటం లేదు. చూడడానికి వచ్చిన యోగికి విషయం అర్థమైంది. అన్నీ వున్నా యింకా ఎక్కువ సంపాదించలేకపోతున్నానన్న దిగులుతో మంచమెక్కాడని గ్రహించి 'ఆనందంగా వున్నవాడి చొక్కా వేసుకుంటే జబ్బు పోతుంది' అన్నాడు. సైన్యాన్ని పంపి రాజ్యమంతా వెతికించారు. ఎవ్వడూ ఆనందంగా లేడు. అందరికీ ఏదో ఒక రకమైన అసంతృప్తే. చివరకు ఒకడు దొరికాడు. వాడు ఆనందంగా వున్నాడు కానీ వాడికి ఒంటి మీద చొక్కాయే లేదు. దరిద్రంలో వున్నా, కప్పుకోవడానికి చొక్కా లేకపోయినా వాడు ఆనందంగా వుంటున్నాడు. అన్నీ ఉన్నా తను ఉండలేకపోతున్నాడు అనే గ్రహింపు రాజుకి కలిగింది.

**అన్నిటా విజయం సాధ్యమా?** - ఒక రంగంలో విజయం సాధించగానే ఆశ పెరుగుతుంది. విజేత ఐన నటుడు డైరక్టరు అవుదామనుకుంటాడు, డైరక్టరు నిర్మాత అవుదామనుకుంటాడు, నిర్మాత బాలీవుడ్‌లోనూ జండా ఎగరేయాలనుకుంటాడు. రెండో దానిలో వాళ్లు విఫలమైతే వాళ్లను విజేతలనాలా? పరాజితులనాలా? సినిమాల్లో ఫెయిలైనవాడు రాజకీయాల్లో రాణించవచ్చు, రాజకీయాల్లో ఫెయిలయిన వాడు వ్యాపారంలో రాణించవచ్చు. చేపట్టిన ప్రతిరంగంలోను విజయం అసాధ్యం. ఒకవేళ మీరు రచ్చ గెలిచినా యింట ఓడిపోవచ్చు. మీ భార్యతో లేక భర్తతో నిత్యం ఘర్షణ పడుతూ వుండవచ్చు, గొడవలు పెరిగి విడిపోవచ్చు. భార్య లేక భర్త దుష్ప్రవర్తన లేదా పిల్లల దుడుకు ప్రవర్తన వలన బ్యాడ్ పబ్లిసిటీ వచ్చి తలకాయనొప్పులు రావచ్చు. వృత్తిపరంగా మీరు విజేతలైనా భర్తగా, తండ్రిగా, కొడుకుగా మీరు పరాజితులు కావచ్చు.

అది గమనించినపుడు ప్రతీవాడూ ఏదో ఒక రకంగా విజేతే, ఏదో ఒకరకంగా పరాజితుడే! పైగా విజయానికి కొలబద్ద లేదు. మీరు పరిధిని విస్తరించుకుంటూ పోయి, అలవికాని లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఓడిపోయానని కుమిలిపోతే ఎవరూ చేయగలిగేది లేదు. సినిమాల విషయానికి వస్తే, గతంలో అన్ని రకాల బడ్జెట్‌లలో సినిమాలు తయారయ్యేవి. అగ్ర హీరోలు భారీ సినిమాలతో బాటు, మధ్యతరహా సినిమాల్లో కూడా నటించేవారు. మధ్యతరగతి సినిమాలు ఓ మాదిరి బడ్జెట్‌లో తయారై 3, 4 వారాలాడి తమ పెట్టుబడిని దాదాపు రాబట్టుకునేవి. వాటిపై ఆధారపడి ఎందరో కళాకారులు, సాంకేతిక నిపుణులు బతికేవారు.

ఇప్పుడది పోయింది, అందరి చూపూ బ్లాక్‌బస్టర్ల మీదే. టాప్ హీరోతో 50 కోట్ల బడ్జెట్ సినిమా అంటూ ఏడాదిన్నర తీయడం, అసంఖ్యాకంగా ప్రింట్లు వేసి, పబ్లిసిటీపై విపరీతంగా ఖర్చు పెట్టి, ఊళ్లో సినిమా హాళ్లన్నీ బుక్ చేసి, మొదటివారంలోనే పెట్టుబడంతా రాబట్టాలని చూడడం! ఎందుకింత రిస్కు, ఏల యింత రొప్పు, మధ్యతరహా సినిమా తీయవచ్చు కదా అంటే 'అబ్బే నేను అగ్రశ్రేణి నిర్మాతని' అని అనిపించుకోవాలన్న తపన. చూడబోతే ఈ మధ్య జాగ్రత్తగా తీసిన చిన్న సినిమాల్లో రిస్కు చాలా తక్కువ వుంటోంది. కానీ విజేత అనిపించుకోవాలన్న తపనతో శిఖరానికి గురి పెట్టడం, గురి తప్పితే అదే శిఖరం నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోంది.

అబ్సల్యూట్ విజయం అనేది లేదు. అది గ్రహించినపుడు విజేత అనిపించుకోవాలనే తాపత్రయం పోతుంది. విజేత కావడానికి ఎన్ని మెట్లు ఎక్కాలి, యిప్పటికి ఎన్ని ఎక్కాం, యింకా ఎన్ని మిగిలిపోయాయి అనే లెక్క వేయడం మానేస్తాం.



విజయం అనేది నీ ఒక్కడి చేతిలో లేదు, అనేక పరిస్థితులు సమకూడితేనే అది సాధ్యం. కావలసిన దినుసుల్లో ఏ ఒక్కటి తగ్గినా అది సిద్ధించదు. అది నీ చేతిలో వుండకపోవచ్చు. దానికే కృంగడం, సమకూరితే పొంగడం - రెండూ అనవసరమే. చేసే పనిని శ్రద్ధగా శ్రమ కోర్చి చేయడం, ఫలితం పట్ల పెద్దగా ఆశ పెట్టుకోకుండా వచ్చినదాన్ని ఆస్వాదించడం, జీవితాన్ని సమగ్రంగా, సంపూర్ణంగా అవలోకించి ఆనందించడం - యివన్నీ విజయసాధనలో భాగమే! 'ఇలా చూస్తే అందరూ విజేతలే అవుతారు, యిక నా గొప్పేముంది' అని నిట్టూరిస్తే అది పరాజయమే!








# కూతురు కాపురం



– కీర్తిశేషులు శ్రీ మధురాంతకం రాజారాం

రైలాగింది. ద్వారం దగ్గర పోరాట పటిమకు సంబంధించి బల ప్రదర్శనం జరుగుతోంది. ఎక్కేవాళ్లకు, దిగేవాళ్లకు మధ్య జరుగుతున్న పోరాటం,టిక్కెట్టుతో అవసరంలేని వినోదం కదా! చూస్తూ నిల్చుండిపోయానేమో, "ఏమండీ! లోపలికొచ్చే ఉద్దేశం లేదా? అక్కడే ఉండిపోతారా?" అంటూ అశరీరవాణిలా మాటలు వినిపించాయి. ఉలిక్కిపడి ఎట్లాగో లోపలికి దూసుకుపోయి, అటువైపు ద్వారం దగ్గర మలుపుతిరిగి, అరలు సర్వే చేసుకుంటూ ముందుకెళ్తున్నాను. మూడో అరలో కిటికీ పక్కనే సీటు దొరక పుచ్చుకుని నాకు కూడా కొంచెం తావు రిజర్వు చేసుకుని "రండి రండి! ఇటు, యిటు..." అంటూ రాజేశ్వరి బరాబరులు పలుకుతోంది. ఎవరో కాదులెండి! మా ఆవిడే! అప్పటికే ఎదుటి సీట్లోని పెద్ద ముత్తయిదువతో మాటలు కలిపినట్టుంది... "చూచారా! బామ్మగారూ! ఇదీ వరస. నేను పిలవకపోయాననుకోండి! ఇకఅంతే సంగతులు! కేర్ ఆఫ్ ప్లాట్ఫారమేననుకోండి..." తన దుస్థితిని నివేదించింది.

"ఎందుకులే తల్లీ! నేనడిగొచ్చిందిగూడా అంతే! మహానుభావుడు, ఉలకడు. పలకడు. పదును వానకైనా పదరడు. ఎండ, చలి, గాలి - దేన్నీ లెక్కపెట్టడు. యోగిసత్తము డనుకోవలసిందే? లంకంత సంసారాన్ని నేను కాబట్టి ఎట్లానో నెట్టుకొస్తున్నాను..." ముక్తాయింపుతో ముసలావిడ శ్రుతి కలిపింది.

"అన్నట్టు మీరు మాతోబాటు స్టేషనులో రైలెక్కినట్టు లేదే! ఎక్కడినుంచి వస్తున్నారు బామ్మగారూ?" - వాకబు చేసింది రాజేశ్వరి. "పెనుగొండ - అని పేరు విన్నావా? ఆ వూరమ్మా మాది. మా ఇంటాయనగూడా అంతో యింతో పేరున్నవాడే! ఈ కాలం భర్తపేరు చెప్పగూడదనేం లేదు గదా! నేనూ కొంచెం మీరిపోయాననుకో! సంగ్రహంగా జి.యస్.రావుగారంటారు.

గిరినాథరావు గారన్నమాట! మా వారని చెప్పుకోడం కాదుగానీ కొండంత గుండెమ్మా ఆయనది. 'దయ' అనేది ఆయన ఇంటిపేరు. 'దాక్షిణ్యం' అన్నది వాళ్ల గోత్రం పేరు. ఎవరెవరు ఏది కావాలని వచ్చినా, తన దగ్గరున్నట్టయితే మారు మాట లేకుండా ఇచ్చేస్తారు. 'ఇలాగైతే ఎలాగండీ?' అంటే, 'చెలమలో తీసిన కొద్దీ నీళ్లూరుతాయిలేవే పిచ్చిదానా!" అంటారు. వెర్రిమారాజు, ఎన్ని జన్మల బంధమో, నాపాలబడ్డారు. గీచిన గీటు దాటడు గదా! 'అబ్బో, ఎంత అదృష్టమో' అనుకుంటారమ్మా లోకులు నన్ను గురించి..."

"మరి మీరు మిమ్మల్ని గురించి ఏమనుకుంటారు బామ్మగారూ?" – ఇంటర్వ్యూకు కూర్చున్న పత్రికా విలేఖరిలా అడిగింది రాజేశ్వరి.
"వద్దులేమ్మా! ఆత్మస్తుతి తప్పు కదూ?".

పెద్దామెగూడా వీలయినంత గడసరితనంతో రాజేశ్వరి విసిరిన ఉచ్చులోనుంచి తప్పించుకుంది.
'ఎవరోగానీ ఈమె సామాన్యురాలుగాదు. తనలాంటి లేతబుర్రల్ని ఎన్నింటిని చూచిందో! ఈవిడతో వీలైనంత సత్యసరళంగా మాట్లాడా'లని అనుకున్నట్టుంది రాజేశ్వరి "మీరు చెప్పకపోతే మాత్రం ఆ మాత్రం తెలుసుకోలేకపోతామంటారా బామ్మగారూ?

ముంజేతి కంకణానికి అద్దం కావాలా? పచ్చి పసుపుకొమ్ము దంచి ఆ పిండితో చేసిన బొమ్మలా ఉండిపోతిరి. తూరుపు ఆకాశంలో పొడుచుకొచ్చే సూర్యబింబంలాంటి బొట్టు. ఎర్రరాళ్ల కమ్మలపైన తెల్లరాళ్లు పొదిగిన మాటీలు, కెంపుతో మిలమిలలాడే ముక్కుపుడక, కడుపున ఓ ఆడబిడ్డ పుట్టివుంటే ఆ యమ్మా మరీ ఎంత బాగుండేదో..." ఈ వయసులోనే ఇలా ఉన్నారంటే, ఇక మీ ప్రాయంలో మీరెంత బాగుండేవారో!

"ఉందమ్మా వుందీ..." గబాలున అందిపుచ్చుకుంది పెద్దావిడ- "నాటికీ నేటికీ అది తీర్చిదిద్దిన అందాల కొలువేగదమ్మా! బిడ్డకేం పేరు పెట్టాలో తోచలా, మా ఇంటికొచ్చి పోతూ వుండే సాధువుల్ని అడిగాము. ఒకాయన "కళ్లు పెద్దవిగా ఉన్నాయి గదా! విశాలాక్షి అనగూడదా?' అన్నాడు. ఇంకొకాయన 'అరరే, కనుపాపలు చేపపిల్లల్లా సంచలిస్తున్నాయి గదమ్మా, మీనాక్షీ అనరాదూ?' అన్నాడు. 'ఈ బంగారు తీగకు మరొకపేరు, మరొకపేరు ఎందుకు? హేమలత అంటే సరిపోలా?' అన్నాడు మరొకాయన. 'మీ యింట్లో 'లలిత' పుట్టిందమ్మా!' అంటూ ఒక యోగి పరవశించిపోయాడు. తండ్రికదంటే ప్రాణం. నాకూ గారాబమేగానీ, ఆడబిడ్డపైన మమకారం పెంచుకోవచ్చునా? ఏనాటికైనా ఓ అయ్య చేతికి పట్టిచ్చి, అత్తారింటికి సాగనంపాల్సినవాళ్లమే గదా? అక్కడేనమ్మా వచ్చింది చిక్కు దానిది బొత్తిగా 'లవ్' వ్యవహారమైపోయింది..."

"లవ్వా? ఎవర్ని ప్రేమించిందండీ బామ్మగారూ?" - రాజేశ్వరి పాలిటికి కథ రసపట్టులోకి వచ్చేస్తున్నట్టే వుంది.

"ఎవరో, ఊరేమిటో, పేరేమిటో తల్లెవరో, తండ్రెవరో కులమేమిటో, గోత్రమేమిటో - డ్యాన్సు మాష్టరట. ఉదయం లేస్తే డ్యాన్సే. పొద్దుపోతే డ్యాన్సే. ముతక బట్టలు తప్పితే మరొకటి కట్టడు. ఏ తల్లి పిలిచి పెడితే అక్కడ తినేస్తాడు. రూపమైతే బాగానే ఉందేదనుకో, మనిషిగూడా గుంభనంగానే వుంటాడు. కానీ, చిల్లిగవ్వ ఆస్తిలేదు. ఏంజూసి వలచిందో ఈ పిల్ల! 'చేస్తే ఆయనకే చెయ్యండి. లేకుంటే ఇలాగే వుండిపోనివ్వండి!' అంటూ మంకుపట్టు పట్టేసింది. అపురూపంగా ఒక బిడ్డను కనిపెట్టుకున్న వాళ్ళం. తప్పలేదమ్మా మాకు. ఇచ్చేశాం. ఇక మనకేం హక్కుంటుంది? ఆయనగారు పెళ్లాన్ని మన రాళ్లసీమనుంచి, ఈ కోస్తావైపు తీసుకొచ్చేశాడు..."

"పోనీలేండి! ఏదో ఒక కళ చేతిలో వుందిగదా! బతకలేకపోరు. ఏమండీ, బామ్మగారూ! అమ్మాయికిప్పుడు కొరతేమీ లేదు గదా?"- పాపం, రాజేశ్వరికైనా సమాధానం చాలా పాజిటివ్ రావాలనే వుంది.
ముసలావిడ కొనసాగించింది.

"మా యింటి మాణిక్యాన్ని చేబట్టాక ఆయనకంతా కలిసొచ్చిందిలే తల్లీ! మేడలొచ్చాయి. మందువాలొచ్చాయి. పాయసాలొచ్చాయి. ప్రాసాదాలొచ్చాయి. అలంకారాలొచ్చాయి. ఆడంబరాలొచ్చాయి. వచ్చిపోయే బలగం బలిసింది. ఎటొచ్చీ అప్పటికీ యిప్పటికీ అల్లుడుగారు మాత్రం భోళారాయుడే! పాదాల పైన పడేవాడికి, నెత్తిపైన చేయి పెట్టేవాడికి తేడా ఏమిటో తెలియదుగదా! ఎదుటి కొచ్చినవాడెవడు? వాడి అంతస్తేమిటి? ఆంతర్యమేమిటి?- అని తెలుసు కోకుండా కోరిన గొంతెమ్మ కోరికలన్నీతీర్చడమేనా? అందువల్ల చిక్కులు రావూ? వచ్చాయమ్మా, వచ్చాయి. నారాయణమూర్తి గారని ఈయనకొక స్నేహితుడున్నాడులే! మహానుభావుడు. ఆయనవల్ల ఎన్నిసార్లు గడచి గట్టెక్కినాడో..." "బామ్మగారూ! మనమళ్లను గురించి, మనవరాళ్లని గురించి చెప్పకనేపోతిరే..." రాజేశ్వరి కొనసాగిస్తున్న ఇంటర్వ్యూ నిరాఘాటంగా సాగిపోతోంది.

"ఇద్దరు బిడ్డలూ మనవళ్లేనమ్మా!" కొనసాగిస్తోంది బామ్మగారు...

"అందులో పెద్దబ్బాయి వెయ్యిళ్ల వేలుపు. ఏ యింట్లో అడుగుపెడితే ఆ యింట్లో అన్నీ శుభాలే ఒనగూడుతాయని ఒక నమ్మకం ఏర్పడిపోయింది. అందరూ ఆహ్వానించడమే. అందరూ షడ్రసోపేతంగా విందులు పెట్టడమే. పేరుకేం తక్కువలేదు. కానీ పెళ్లయితే చేసుకోలేదు. ఆ లోటు పూరించడానికన్నట్టుగా చిన్నబ్బాయికి రెండు వివాహాలు, ముద్దులు మూటలు గట్టే కోడళ్లు. లోక వ్యవహారాలన్నీ భర్తవైతే, ఈ భార్యలు బచ్చాన బొమ్మల్లా తిరుగుతూ ఇంటి పనులు చక్కబెట్టుకుంటారు. అత్తకు కాసంతపని పెట్టరు. ఆమె కాలుపైన కాలు వేసుకుని కూచోవలసిందే..."

"చాలా సంతోషమండీ బామ్మగారూ! ఇప్పుడు అమ్మాయినీ బిడ్డల్నీ చూచిరావడం కోసమని బయల్దేరినట్టున్నారు కదండీ!" అంది రాజేశ్వరి.
పెద్దావిడ ముఖంలో విచారతరంగం ఒకటి పొరాడింది. "ఏం సంతోషమో ఏమో! ఈ మధ్య అమ్మాయి యింట్లో దొంగలు పడ్డారట. వాళ్లేమైనా చెప్పి పంపించారా? కర్ణాకర్ణిగా తెలిసింది. ఎంతపోయిందో, ఏమిటో? అమ్మాయి దిగులు పడిపోయిందేమోనని నా బెంగ. అందుకేనమ్మా వెళ్తున్నా..."

రైలు కృష్ణానది వంతెనపై తిరుగిడుతోంది. ప్రయాణీకులు పెట్టెలు, బుట్టలు సర్దుకుని దిగిపోవడానికి సిద్ధమౌతున్నారు. ప్లాట్ఫారం వచ్చేస్తుంటే నేను రాజేశ్వరి వెలుపలికి చూస్తున్నాము. నీటిలోనుంచి నీడ జారిపోయినట్టుగా ముసలావిడ ఎప్పుడు దిగిపోయిందో తెలియదు. కొంతసేపటికి ప్లాట్ఫారంపైన కిటికీలోనుంచే కనిపించింది. రాజేశ్వరి విస్మయపడిపోతూ "ఏమిటండీ బామ్మగారూ! చెప్పకుండానే దిగిపోయారే! ఇక్కడేనా మీ అమ్మాయి వుండడం?" అని ప్రశ్నించింది.

"ఇదేనమ్మా! అదిగో ఆ కొండపైన కనిపించడంలా; ఆ యిల్లే!"
ఆనందాశ్చర్యవిభ్రమాలతో రాజేశ్వరి తత్తళించిపోయింది. "అదేనా? ఆ యిల్లేనా? మీ అమ్మాయి పేరేమిటన్నారండీ బామ్మగారూ?"
"పేరు నేనెక్కడ చెప్పానమ్మా? అందరికీ తెలిసిందేలే, కనకదుర్గ..."
'కనకదుర్గ, కనకదుర్గ...'- రాజేశ్వరి పెదవులు సవ్వడిలేకుండా చలిస్తున్నాయి. జనసమూహంలో కనుమరుగైపోయిన బామ్మగారు మళ్లీ కనిపించనేలేదు.






## మేడారం ఉపోద్ఘాతం:

ఒక ఏడు వందల సంవత్సరాల కాల చక్రం వెనక్కి తిప్పితే - గిరిజనుల మౌఖిక సంప్రదాయాలు, ప్రజావిశ్వాసాలు చెబుతున్నట్లుగా తరతరాలుగా గిరిజనుల జ్ఞాపకాలలో, జానపద గీతాలలో, ఆచారాలలో జీవిస్తూ వచ్చిన ఒక మహా సంగ్రామ చిత్రాన్ని మన ముందుంచుతుంది.

ప్రస్తుత తెలంగాణ నేల గా పిలుస్తున్న ములుగు జిల్లాలోని మేడారం అటవీ ప్రాంతం లోకి లోతుగా వెళ్తుంటే అక్కడ కనిపిస్తుంది కీకారణ్యంలో ఒక భీకరమైనా మహా సంగ్రామం, భయానక అరణ్య మారణకాండ, మునుపెన్నడూ అడవి చూడని యుద్ధం, ఓరుగల్లు కాకతీయుల సైన్యం మేడారం ఆదివాసుల పై అప్రకటిత సమరం, పరస్పర కత్తుల కవ్వింతలు, విల్లు బాణ బల్లెల విజృంభణలు, అశ్వగజ దళం తో ముప్పేట దాడి, ఆ ప్రకంపనలతో దద్దరిల్లుతున్న కారడవి, తల్లడిల్లుతున్న అడవి తల్లి, ఆవిరవుతున్న జీవ జాతి , సెలయేరై పారుతున్న నెత్తుటి ప్రవాహం, తెగి పడుతున్న ఆదివాసి తెగ తలలు, కరి మేఘాల సాక్షిగా సాగుతున్న నర మేధం, ఆటవికులు అమాయకుల ఆక్రందనలతో రోదిస్తున్న ప్రకృతి పుడమి.

ఆ మారణకాండ ని అడ్డుకోవడానికి ఆ క్షేత్రానికి కాంతి వేగంతో సంధించిన శరం వలె ఉక్రోషంతో దూసుకొస్తున్న ఒక ఉప్పెన లాంటి శక్తి, అది శత్రువుల గుండెల్లో దడ పుట్టించే దండయాత్ర, ఊపిరి సలపకుండా చేసే ఊచకోత, ఉరికించి ఉరికించి ఉరి తీసే వీర వనిత అమర గాథ, చరిత్ర రక్త సింధూరం తో రచించే క్షణాలను అల్లుకుంటూ పోతున్న నారీ శక్తి విశ్వరూపం, మహా వృక్షాలు ఎత్తైన కొండ చరియలు, లోతైన దీవులు సాక్షిగా ఆ దండకారణ్యంలో శంఖారావంతో అశ్వం పై ఖడ్గముతో సమర భేరి మోగిస్తూ వస్తుంది మరి ఎవరో కాదు ఆ ఆదివాసుల ఇలవేల్పు సమ్మక్క తల్లి, ఆమె వెంట వస్తున్న మరో వేగు చుక్క, సూర్య కాంతి ల వస్తూ కాళ్ళ బేరాలకు వచ్చిన శతృవుల కాళ్ళబేరాలను చీల్చుకుంటూ ముందుకు వస్తున్న మరో వీరోచిత వనిత సమ్మక్క తల్లి వీర వారసురాలు ఆడ బిడ్డయినా సారలమ్మ, ఇద్దరు కలిసి కదన రంగం లో చేస్తున్న యుద్ధం. తమ కోసం కాదు పచ్చగా ప్రకృతి ఒడిలో సేద తీరుతున్న అడవి తల్లి మన్నెం బిడ్డలు , ఆది వాసి గిరిజనుల పై జరుగుతున్న కాకతీయ రాజుల అకృత్యాలను, అన్యాయాన్ని, అరాచకాలను, దౌర్జన్యాన్ని, ఓర్పుతో సహించి చివరకు చేయి దాటే తరుణంలో తామే పోరాట యోధుల రూపం పూనుకొని యుద్ధ భూమిలోకి దూసుకొచ్చి శత్రువుల గుండెల్లో వణుకు తెచ్చారు. నిర్విరామ పోరాటం చేస్తూ అడవులు, ప్రకృతి, పశు పక్షాదులు, అరణ్య సంరక్షణ కోసం చేస్తున్న సంగ్రామం లో చివరకు కాకతీయ సైన్యం ముప్పేట చేసిన వెన్నుపోటు దాడి తో ప్రాణాలు ఒగ్గక తప్పలేదు. కళ్ళ ముందు కూతురు సారలమ్మ మృత్యువును చూస్తూ పుట్టెడు శోక సంద్రం లో మునిగి వున్నా ఇంకా యుద్ధం చేస్తూనే చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి ఆ రక్తపు బొట్టునే ఎర్రటి కుంకుమ భరిణె గా మారిపోయి ఆ సమ్మక్క తల్లి నేలకొరిగింది చనిపోతూ కూడా తమ అడవి బిడ్డల కోసం ఎప్పుడు ఆ అడవిలో ఉంటానని మాటిచ్చింది, మన్నెం, ఆది, కోయ, గిరిజన వాసుల పాలిట దేవతల మారింది సమ్మక్క సారలమ్మ.








## కాకతీయులతో యుద్ధం ఎందుకు జరిగింది :

ఒకప్పుడు భారతదేశానికి కేంద్ర బిందువు ల దక్షిణాన కాకతీయులు సంయుక్తంగా పరిపాలన చేసేవారు, ఆ కాలంలో ములుగు ప్రాంతంలో దట్టమైన అడవుల మధ్యన మేడారం అనే గిరిజన పల్లె ఉండేది, అక్కడ ఉన్న గిరిజనులు అడవి బిడ్డలు గాసం, వ్యవసాయం చేసుకుంటూ ఉండే వారు , వారికి కాకతీయుల సామంత రాజు కోయదొర మేడిరాజు అధిపతి, మేడి రాజు కుమార్తె సమ్మక్క చిన్నపుడు పులి సింహా ల సంరక్షణ లో వేటకు వెళ్లిన గిరిజన తండా వారికీ పాప రూపం లో దొరికితే మేడిరాజు కుమార్తె గ పెరిగి అత్యంత ధైర్య సాహసాలు, విలు విద్య తో పాటు తమ గిరిజన అది వాసుల మంచి చెడ్డలు చూసుకునేది , మేడిరాజు అనంతరం కోయదొర పగిడిద్ద రాజుని పరిణయం చేసుకున్నాక వారికీ సారలమ్మ, జంపన్న, నాగులమ్మ పిల్లలు పుట్టారు, కరువు కాలం లో కాకతీయ రాజులు విధించిన పన్నులుకు, శిస్తులకు, అధికారానికి ఆది వాసి గిరిజనులు అణగారిపోతూ అల్లాడి పోతున్న సమయం లో అడవి బిడ్డగ సమ్మక్క ధైర్యంతో ముందుకు వచ్చి ఆ రాజుల పెత్తందారీ అజమాయిషీ గిరిజన బిడ్డలా గొంతుక ల గళం విప్పి వారి పై ఎదురు తిరిగి దండయాత్ర చేసింది, ఆ ప్రాంతానికి దేవతలా వెలసింది, అదే బాటలో సమ్మక్క బిడ్డ సారలమ్మ కూడా గిరిజన తండా ప్రజల పక్షాన పోరాటం చేసి అమరులయ్యారు, వనం కోసం గిరి జనం కోసం అసువులు బాసి వన దేవతలు అయ్యారు ఆ తల్లి బిడ్డలు. ఆ రోజు జరిగిన మహా పోరాట ఫలితమే ఈ రోజు కూడా మేడారం లో సమ్మక్క తల్లి, సారలమ్మ ని గుర్తు చేసుకుంటు చేస్తున్న అతి పెద్ద జాతర, తెలంగాణ కుంభమేళా గ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం జాతర.

## సమ్మక్క - సారలమ్మ జాతర విశిష్టత :

అడవి, పుడమి, కడలి, పంచభూతాలు, ప్రకృతి, పశు పక్షాదులు, మానవులు అందరూ ఈ భూమి బిడ్డలే , దానిని కదిలించిన వారికి ఏ హాని తలపెట్టిన ప్రతి సారి కల్లోలమే పుడుతుంది, దానిని సంహరించి ఆ ఉపద్రవం నుండి కాపాడే శక్తి ఏదో ఒక రూపంలో దర్శనమిస్తూనే ఉంటుంది అది యుగ యుగాలుగా వస్తున్న చరిత్ర, అలా లోక కల్యాణార్థం కాకతీయ రాజులు మేడారం ప్రజల పై, అడవి పై చేసిన అకృత్యాలకు తగిన గుణపాఠం చెప్పడానికి తరలి వచ్చిన తల్లి బిడ్డలే సమ్మక్క సారలమ్మలు, గిరిజన అది వాసులు సమ్మక్క సారలమ్మ ను ప్రత్యక్ష దేవతలుగా విశ్వసిస్తారు .

కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు అప్పటి నుంచి మేడారం జాతర ను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఘనంగా నిర్వహిస్తూ వచ్చారు, కాలక్రమేణా అది ఒక మహా జాతర గా ఆధ్యాత్మిక రూపం దాల్చుకుంది.

తెలంగాణలో కుంభమేళా గా గుర్తింపు తెచ్చుకున్న మేడారం జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి మాఘ మాసంలో వస్తుంది, జాతరకి నెలల ముందు నుండే భక్తుల రాక మొదలవుతుంది, కేవలం తెలంగాణ ప్రాంతం నుండే కాదు ఆంధ్ర, మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ భారతదేశం నలు వైపులా నుండి తండోప తండాలుగా కోట్లాది భక్తులు మనసు నిండా భక్తి భావంతో తమ ఆకాంక్షలు, కోరికలు, మొక్కులు, ముడుపులు చెల్లించుకోవడానికి వస్తారు.

సమ్మక్క కుమారుడు జంపన్న యుద్ధ సమయం లో వీరోచితంగా పోరాడి చివరకు సమీపం లో సంపెంగ వాగు లో అమరులు అవుతారు ఆ విధంగా ఆ వాగుకి జంపన్న వాగు అని పేరు వచ్చింది, జాతరకు వచ్చే భక్తులు ముందుగా జంపన్న వాగు లో స్నానాలు ఆచరించి అమ్మ వారి దర్శనానికి వస్తారు.

సమ్మక్క సారలమ్మ కి విగ్రహ రూపం ఉండదు కేవలం కుంకుమ భరిణె రూపంలో జాతర సమయంలో నే భక్తుల సందర్శనార్థం గద్దెల వద్ద దర్శనమిస్తారు వారిని కన్నెపల్లి బయ్యక్కపేట నుండి ఆది వాసుల ఆచారం ప్రకారం అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా కోయ వారు గద్దెల మీదకు తీసుకు వస్తారు, వారితో పాటు సమ్మక్క భర్త పగిడిద్ద రాజు, అల్లుడు గోవిందరాజులు, మరో కుమార్తె నాగులమ్మ కూడా భక్తుల దర్శనార్థం గద్దెల మీదకు వస్తారు, గిరిజన సంప్రదాయం ప్రకారం ఇక్కడ ప్రత్యేక కోయ, లంబాడి మహిళలు పూజారులు వారే గద్దెల వద్ద ఉండి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు భక్తులు అమ్మ వారి కోసం తెచ్చిన మొక్కులు కానుకలు అమ్మవారికి సమర్పించిన వారికి ఆశీర్వాదం ఇస్తారు, ముఖ్యంగా మహిళా భక్తులు అమ్మ వార్లకు ఒడి బియ్యం, బోనం, చీర సారా సమర్పించుకోవడం అనాదిగ వస్తున్న ఆచారం, అదే విదంగా తమ కోరికలు నెరవేర్చమని బంగారం బదులుగా అమ్మ వార్లకు ఎంతో ప్రీతీ ప్రత్యమైన బెల్లంను సమర్పించుకుంటారు భక్తులు, నల్ల కోళ్లు, యాటలు (గొర్రెలు , మేకలను), కల్లు సాకతో అమ్మవారికి నైవేధ్యం పెట్టడం ఆనవాయితీ.



మేడారం యొక్క విశిష్టతను ఇతరులతో పంచుకోవాలని సంకల్పం తో చేసిన ఈ వ్యాస ప్రయత్నం.

" లోక సమస్త సుఖినోభవంతు ,
ధర్మో రక్షతి రక్షితః , వనమెల్ల జగం సుఖం ప్రాప్తి ! "



-- వంశీ మునిగంటి

# పదాల పండుగ

## మాటల మాయ



సత్యేంద్ర పగడాల

మన పెద్దలు ఎందుకు అలంకారాలతో మాట్లాడేవారు?
ఎందుకంటే
**నిజం నేరుగా చెప్పితే గాయం చేస్తుంది. అలంకారంగా చెప్పితే ఆలోచింపజేస్తుంది !!**

అలంకారాలు కేవలం అందం కోసం కాదు. అవి మన భావాలను మృదువుగా చెప్పే మార్గం.
నేరుగా చెప్తే - "నువ్వు కోపంగా ఉన్నావు."
అలంకారంగా చెప్తే - **"నీ అందమైన కనుబొమ్మలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి."**

అలంకారాలు. కవిత్వానికి మాత్రమే కాదు -
మన సంభాషణకు, మన సంబంధాలకు, మన నవ్వుకు కూడా అవసరం.

మాటలకు మణిహారం - అలంకారం
భావాలకు బంగారు పూత - అలంకారం
నవ్వుకు నిండుదనం - అలంకారం

మన తెలుగు భాష అంటే పదాల పల్లకి. ఆ పల్లకిల్లో కూర్చుని వస్తాయి అలంకారాలు.
అవి లేకపోతే కవిత్వం అనేది పప్పు లేకుండా పులిహోర లాంటిది.

### అలంకారాలు - సంక్షిప్తంగా

అనుప్రాస ఒకే అకర ధ్వని పునరావృతం
యమకం-ఒకే పదం వేర్వేరు అర్థాలంలో వాడటం
రూపకం - నేరుగా పోలిన ఇవ్వడం
ఉపమ - "లాగా" అనే సాలికలలో చెప్పడం
అతిశయోక్తి- అతిగా చెప్పడం జడ పదార్థాలకు జీవ లక్షణాలు ఇవ్వడం

అలంకారాలు పాఠ్యపుస్తకాలలో మాత్రమే ఉండవు.
అలంకారాలు - మన ఇంటి సభ్యులు. మన అమ్మ ప్రేమ - రూపకం
మన నాన్న మందలింపు - ఉపమానం మన పిల్లల అల్లరి - అతిశయోక్తి

మన అమ్మలు:
"తిను తిను తిను" "చదువు చదువు చదువు" (అనుప్రాస అలంకారం)
మన పిల్లలు పరీక్షలు ముందు :
"నాన్నా- నేను చాలానే చదివాను." ఫలితం వచ్చిన తర్వాత: "పేపర్ కాస్త కష్టంగా వచ్చింది." (వ్యాజస్తుతి)

మన బాస్ "ఈ పని చిన్నది" అంటాడు. కానీ అది చూస్తే హిమాలయాన్ని చెంచాతో తవ్వమన్నట్టు ఉంటుంది.
(ఇది అతిశయోక్తి )

ఇది పిట్టకథ

# నవ్వుతో గెలిచిన మనిషి- కిరణ్

నగరం ఉదయం కళ్ళు తెరవదు. రాత్రే అది నిద్రపోలేదు.
లైట్లు - ఆకాశం నుంచి పడిపోయిన నక్షత్రాల్లా మెరుస్తున్నాయి.
బస్సులు – ఆగని గడియారాలు. మనుషులు - పరుగులు తీసే ఆలోచనలు.

కిరణ్ ఆ నగరంలో ఒక ఉద్యోగి. బయటకి చూస్తే - సాధారణ ఉద్యోగి,
లోపలకి చూస్తే -
జీవితం అనే రంగస్థలంలో ఒకేసారి నటుడు, దర్శకుడు, ప్రేక్షకుడు. (రూపక అలంకారం)
అతనికి ఒక అలవాటు ఉంది
ఏ సమస్య వచ్చినా ముందుగా నవ్వుతాడు. అది కొందరికి బలహీనత.
కానీ అతనికి అది ఆయుధం.

చిన్నప్పటి నుంచే కిరణ్ అలానే ఉండేవాడు.
ఒకసారి స్కూల్లో టీచర్ అడిగింది: "హోంవర్క్" ఎందుకు చేయలేదు?"
అతను నవ్వుతూ అన్నాడు:
"మేడమ్... చేయాలనుకున్నాను... కాని నిద్ర వచ్చి నా ప్లాన్ దొంగిలించింది."
క్లాస్ నవ్వింది. టీచర్ కోపం తగ్గింది.
"చిరునవ్వు అనేది మనసు తలుపులని తిరిచే మంత్రం అతను అర్థం చేసుకున్నాడు.

జాబ్ మొదలైన తర్వాత - జీవితం మారింది.
వ్రతం వస్తుంది. బిల్లులు ఎదురుచూస్తున్నాయి. డెడ్లైన్లు సముద్రం లా ఉన్నాయి.

కిరణ్ ఫ్రెండ్ అడిగాడు:
"నువ్వు టెన్షన్ ఎలా మేనేజ్ చేస్తావు?"
కిరణ్ నవ్వి అన్నాడు:
**"ఆందోళన ఉక్కిరిబిక్కిరి చేస్తే చిరునవ్వుని ఆశ్రయిస్తా"**

భార్గవి అతని జీవితంలోకి వచ్చిన తర్వాత - కిరణ్ జీవితం మారిపోయింది.

ఆమె నవ్వు - వసంతం
ఆమె మాట్ల - మాధుర్యం
ఆమె చూపు - చందమామ వెలుగు

కిరణ్ మనసులో మొదటిసారి బయం వచ్చింది. "నేను సరిపోతానా?" అని.
ఆమె ప్రాక్టీకల్ - అతను భావోద్వేగం

ఒకసారి ఆమె అడిగింది: "నువ్వు ఎందుకు ఎప్పుడూ నవ్వుతావు
కిరణ్ అన్నాడు: "నవ్వు లేకపోతే... మనసు బరువు అవుతుంది."
మాటల్లో మొదలైన స్నేహం మనసుల్లో పెరిగిన అనుబంధం నవ్వుల్లో కనిపించిన ప్రేమ

భార్గవి చెప్పింది-
"నువ్వు నవ్వితే నాకు ధైర్యం వస్తుంది."

తండ్రిగా మారిన రోజు -
చిన్న చేతులను పట్టుకున్నప్పుడు -
అతను అనుకున్నాడు: "ఇది బాధ్యత కాదు... నా గమ్యం."

మొదటి పెద్ద షాక్ - కంపెనీ లేఆఫ్.
కిరణ్ పేరు లిస్ట్ లో ఉంది. ఆ క్షణం అతని మనసు గాజు లా పగిలింది.
(ఉపమానం)
ఇంటికి వెళ్తూ నవ్వాడు: "ఇది ముగింపు కాదు... కొత్త అధ్యాయం."

నగరం కిరణ్ కి చెప్పింది. ఇక్కడ నవ్వు కంటే నైపుణ్యం ముఖ్యం.
కానీ కిరణ్ నగరానికి నేర్పింది - నవ్వు ఉంటే మనిషి నిలబడగలడు.

కిరణ్ కిటికీ దగ్గర నిలబడి ఉన్నాడు.
అతని చేతిలో టీ కప్పు. టీ చల్లారిపోయింది. ఆలోచనలు మాత్రం వేడిగా ఉన్నాయి.

జీవితం అతనికి మూడు పాత్రలు ఇచ్చింది.
బాధ్యతల తండ్రి నమ్మదగిన భర్త, ఒత్తిడిలో జీవించే ఉద్యోగి

అతను తనలో తానే నవ్వుకున్నాడు.
"జీవితం ఒక రంగస్థలం అయితే... నేను ఒకేసారి హీరో కూడా, జోకర్ కూడా."
ఆ నవ్వులో అలసట ఉంది. ఆ నవ్వులో ఓటమి ఉంది. ఆ నవ్వులో ఆశ కూడా ఉంది.
భార్గవి అతని కళ్ళలో చూసి అర్థం చేసుకుంది
అతను భయపడుతున్నాడు. కానీ బలంగా నిలబడతాడు.

**"నవ్వు అంటే సమస్యలు లేవు కాదు.**
**సమస్యలతో కూడ జీవించగలం అన్న ధైర్యం."**

ఇంటర్వ్యూలు, వెయిటింగ్, రిజెక్షన్.. ఇంటర్వ్యూలు, వెయిటింగ్, రిజెక్షన్....
ఒక రోజు పార్క్ లో కూర్చుని పిల్లలు ఆడటం చూశాడు:
"జీవితం పందెం కాదు... ప్రయాణం."

### కొత్త జాబ్

ఇంటర్వ్యూలో అడిగారు:
"మీ బలమైన పాయింట్?"
కిరణ్: "సమస్యలు ఎక్కలేని గోడలు కాదు, ఎక్కగలిగిన మెట్లు."
అది అతన్ని ఎంపిక చేసింది.

ఆఫీసులో అందరికి కిరణ్ ఇష్టం అయ్యాడు. ఎందుకంటే అతను సమస్యలకంటే పరిష్కారాలు మాట్లాడేవాడు.

ఒక సాయంత్రం
పిల్లలు నవ్వుతూ ఆడుతున్నారు. భార్గవి కిచెన్ లో పాట పాడుతోంది.

కిరణ్ డైరీలో రాశాడు:

**జీవితం – ప్రయాణం**
**కష్టం – గురువు**
**నవ్వు – ఆయుధం**
**కుటుంబం – గమ్యం**
**సంపాదన జీవితం కాదు. సంబంధాలు జీవితం.**

అలంకారాలు కేవలం కవిత్వానికి కాదు. మన దైనందిన జీవితానికి కూడా అవసరం.

అవి...కష్టాన్ని నవ్వుగా మార్చుతాయి
కోపాన్ని మాటగా మార్చుతాయి
నిజాన్ని అందంగా చెప్తాయి

మీకు చదివేటప్పుడు నవ్వు వచ్చి... చివరలో కొంచెం ఆలోచన వచ్చి ఉంటే...

**'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః'** అన్న లోకోక్తికి అర్థం పసిపిల్లలకు, పశువులకు, పాములకూ కూడా సంగీతం తెలుసు అని. కాని దాని నిగూఢార్థం వేరే వుంది. సంగీతమనేది అసామాన్యమైనది, అందరికీ అందనిదీ. అందుకే **శివః:** అంటే పణుబ్బుడైన కుమారస్వామికి మాత్రమే తెలుసు. **పశుః:** అంటే రిషభకర్త అయిన గాననాట్య యోగి నందీశ్వరుడికి మాత్రమే అది తెలుసు. అనంతుడు అపారశాస్త్రజ్ఞాని, మహోపండితుడు **ఫణిః:** అంటే ఆదిశేషువుకు మాత్రమే తెలుసు. అందరికీ అందేది కాదు సంగీతమని ఆ విశేషార్థం.

## పెదవులు కలవని పద్యాలు



నానాన్న నీనాన్నని నేనన్నానా
నీనాన్న నానాన్నని నేనన్నానా
నీనాన్న నీనాన్నే నానాన్న నానాన్నే



నానూని నీనూనని నేనన్నానా
నీనూని నానూనిని నేనన్నానా
నీనూని నీనూనే నానూని నానూనే



కాకీక కాకికి కాక కేకికా?

# గుర్రం జాషువా గారి సాహిత్య విశ్వం

## ఒక స్వరానికి శతాబ్ద ప్రతిధ్వని



తెలుగు సాహిత్యంలో కొన్ని స్వరాలు కాలాన్ని దాటి వినిపిస్తాయి. అవి కేవలం పదాల శబ్దం కాదు; సమాజపు అంతరంగం నుంచి ఉద్భవించిన నిశ్శబ్ద అరుపులు. అలాంటి అరుదైన స్వరాల్లో గుర్రం జాషువా గారి కవిత్వం ఒకటి. జాషువా గారు కేవలం కవి మాత్రమే కాదు—ఒక సామాజిక తత్వవేత్త, ఒక మానవతావాది, ఒక చైతన్య ప్రేరకుడు.

జాషువా గారు 1895 సెప్టెంబర్ 28న లో జన్మించారు. సామాజికంగా అణగారిన వర్గానికి చెందిన ఆయన బాల్యం సామాజిక అసమానతల మధ్య గడిచింది. విద్యా వ్యవస్థలోనూ, సామాజిక వ్యవస్థలోనూ ఎదురైన కుల వివక్ష ఆయన ఆలోచనలను ప్రభావితం చేసింది. అవమానాలు ఆయన మనసులో మౌన గాయాలుగా మిగిలాయి.

కానీ ఆ గాయాలు ఆయనను కఠినుడిగా మార్చలేదు; కవిగా తీర్చిదిద్దాయి.

సాధారణంగా వేదన మనిషిని రెండు మార్గాల వైపు నడిపిస్తుంది:

మౌనం — నిరాశ, స్వీకారం

స్వరం — నిరసన, ప్రశ్న

జాషువా రెండో మార్గాన్ని ఎంచుకున్నారు.

అవమానాలు, అనుభవాలు ఆయనలో నిరాశను కాదు; నిరసనను కలిగించాయి. ఆ నిరసన ఆయుధం కవిత్వమైంది. ఆయన నిరసనలో ఆగ్రహం ఉన్నా, అది విలువల కోసం. ద్వేషం లేదు; ధర్మబద్ధమైన ప్రశ్న మాత్రమే ఉంది. ఆయన కవిత్వం కేవలం పదాల సమాహారం కాదు; అది ఒక కాలపు గాథ, ఒక వర్గపు వేదన, ఒక సమాజపు మనస్సాక్షి. కులవివక్ష, మతపరమైన కపటత్వం, సామాజిక అసమానతలు, మానవ సమానత్వం వంటి అంశాలను అత్యంత సున్నితంగా, కానీ ధైర్యంగా ప్రశ్నించిన కవి జాషువా.

బాధ వ్యక్తిగతమైనదే అయినా, దాని రూపం సామూహికం
వేదన వ్యక్తి నుంచి పుట్టి, సమాజాన్ని ఉద్దేశిస్తుంది
కవిత్వం వినోదం కాదు, వినిపించే వేదన

## శైలి - భాషా నిర్మాణం

జాషువా గారి కవిత్వం చదివినప్పుడు మొదట గమనించేది భాష యొక్క సహజ ప్రవాహం. ఆయన కవిత్వం క్లిష్ట పదజాలంతో మెరిపించదు; సరళమైన తెలుగు పదాలతో హృదయాన్ని తాకుతుంది. సాంప్రదాయ అలంకారాలను అధికంగా వినియోగించకుండా, సున్నితమైన వ్యంగ్యం, గంభీరమైన భావవ్యక్తీకరణ కి ప్రాధాన్యం ఇచ్చిన విధానం ఆయన ప్రత్యేకత. సంప్రదాయ ఛందస్సులను అవగాహన చేసుకుని ప్రాస నియమాలు పాటించినా భావానికి బంధనంగా మార్చలేదు - అనుగుణంగా లయను మార్చారు. "గబ్బిలం" లో కనిపించే ప్రవాహం, "ఫిరదౌసి" లో కనిపించే గంభీరత, "ముంటాజ్ మహల్" లో కనిపించే సౌందర్యలయ—ఈ మూడు కవితా నిర్మాణ వైవిధ్యానికి ఉదాహరణలు.

### గబ్బిలం - తెలుగు సాహిత్యంలో ఒక విప్లవాత్మకమైన సామాజిక సందేశ కావ్యం

కాళిదాసు 'మేఘదూతం' లో విరహ వేదనను పంపడానికి మేఘాన్ని రాయబారిగా ఎంచుకుంటే, జాషువా తన సామాజిక వెలిని చాటడానికి గబ్బిలాన్ని ఎంచుకున్నారు. మేఘదూతంలో రాయబారి అందమైనది, కానీ 'గబ్బిలం' లో రాయబారి అసహ్యించుకోబడేది.

జాషువా గబ్బిలాన్ని రాయబారిగా ఎంచుకోవడంలో గాఢమైన అంతరార్థం ఉంది: ఈ కావ్యం ప్రధానంగా ఒక పేద దళితుని ఆత్మకథగా సాగుతుంది.

**సామాజిక పోలిక:** సమాజంలో గబ్బిలం ఎలాగైతే అశుభ్రమైనదిగా, అశుభ సూచికగా పరిగణించబడుతుందో, దళితులు కూడా అలాగే వివక్షకు గురవుతున్నారు.
**ఆలయ ప్రవేశం:** దళితులకు ఆలయ ప్రవేశం లేని ఆ రోజుల్లో, గబ్బిలం మాత్రం నిర్భయంగా గుడి గోపురాల్లో నివసించగలదు. అందుకే తన బాధను దేవుడికి (శివుడికి) చేరవేయడానికి గబ్బిలం సరైన రాయబారి అని కవి భావించారు.
**అస్థిత్వం:** గబ్బిలం పక్షి కాదు, జంతువు కాదు; అలాగే దళితులు మనుషులైనా వారికి కనీస మానవ గౌరవం దక్కడం లేదని జాషువా ఆవేదన వ్యక్తం చేశారు.
**దేశభక్తి మరియు చరిత్ర:** గబ్బిలం కాశీకి వెళ్లే క్రమంలో భారతదేశంలోని చారిత్రక కట్టడాలను, సంస్కృతిని కవి వర్ణిస్తారు. భారతదేశ గొప్పతనాన్ని కొనియాడుతూనే, ఆ గొప్ప దేశంలో ఒక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపారు.

కవి దేవుణ్ని నిందించడు; కానీ దేవుడి పేరుతో జరుగుతున్న వివక్షను ప్రశ్నిస్తాడు.
**"నీవు లోపలికి వెళ్ళగలవు; నేను ఎందుకు కాదు?"** అనే ప్రశ్నే ఈ కావ్య హృదయం.

## ఫిరదౌసి

పర్షియన్ మహాకవి ఫిరదౌసి జీవితాన్ని ఆధారంగా తీసుకుని రచించిన "ఫిరదౌసి"లో కవి గౌరవం, రాజ్యాధికారం, రాజు వాగ్దాన భంగం, కవి నిరాశ, స్వాభిమానం, ఆత్మగౌరవం—ఇవి ప్రధానాంశాలు. ఇది జాషువా స్వీయ అనుభవానికి ప్రతిబింబం. సమాజం అంగీకరించకపోయినా, సత్యం మారదు కవి గౌరవం బహుమతుల్లోసంపదలో కాదు; ఆత్మగౌరవంలో ఉంది అనే విశ్వాసం ఇందులో ప్రతిఫలిస్తుంది.

## ముంతాజ్ మహల్

తాజ్ మహల్ ఒక ప్రేమ చిహ్నంలా కాకుండా, పేదవాడి శ్రమకు గుర్తుగా తాత్విక దృక్పథంలో, ప్రపంచ స్థాయి కట్టడాన్ని మానవీయ కోణంలో విశ్లేషించారు. ముంతాజ్ మహల్ కావ్యం రాచరికపు దుబారాను నిశితంగా విమర్శిస్తుంది. షాజహాన్ తన వ్యక్తిగత ప్రేమను చాటుకోవడానికి ప్రజల సొమ్మును (ప్రజాధనాన్ని) ఎలా ఖర్చు చేశారో జాషువా గారు ఎత్తిచూపారు. దేశంలో పేదరికం తాండవిస్తున్న సమయంలో, కనీసం ఉండటానికి ఇల్లు లేని పేదలు ఉన్న కాలంలో, ఒక మృతదేహం కోసం కోట్లాది రూపాయలతో సమాధి కట్టడం ఎంతవరకు సమంజసం? అని ఆయన ప్రశ్నిస్తారు. ఇది ఆయనలోని సామాజిక స్పృహకు నిదర్శనం.

## క్రీస్తు చరిత్ర

1970లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న ఈ కావ్యం, తెలుగు ప్రబంధ శైలిలో బైబిల్ గాథను ఆవిష్కరించిన గ్రంథం. కేవలం ఒక మత ప్రవక్త జీవిత చరిత్రగా కాకుండా, లోక కల్యాణం కోసం ప్రాణత్యాగం చేసిన ఒక మహాత్ముని గాథగా దీనిని జాషువా తీర్చిదిద్దారు. అధికారం, అహంకారం కంటే ప్రేమ, త్యాగం గొప్పవని ఈ కావ్యం నిరూపిస్తుంది.
గుర్రం జాషువా గారి రచనలు కేవలం సాహిత్యం కాదు—అవి ఒక సమాజపు పునర్నిర్మాణ పిలుపు. సమానత్వం కోసం పోరాటం చేసే ప్రతి స్వరంలో ఆయన ప్రతిధ్వని వినిపిస్తుంది.

**రచనల వర్గీకరణ :-** జాషువా గారు రాసిన ముప్పైకి పైగా రచనలను ప్రక్రియాపరంగా ఎనిమిది రకాలుగా వర్గీకరించవచ్చు

1. **పద్యకావ్యాలు :-** హిమధామార్మ పరిణయము, శ్రీ కన్యకాపరమేశ్వరి, శివాజీ.
2. **గద్యకావ్యాలు :-** కుశలవోపాఖ్యానము, చిన్ననాయకుడు.
3. **లఘు కావ్యాలు :-** ఫిరదౌసి, ముంతాజ్ మహల్.
4. **ఖండకావ్యాలు :-** స్వప్న కథ, అనాథ, గబ్బిలం, కాందిశీకుడు, నేతాజీ, బాపూజీ, స్వయంవరం, రాష్ట్రపూజ, కొత్తలోకం, ముసాపరులు, నాగార్జునసాగర్.
5. **ఖండిక - ఖండకావ్యాలు :-** 1924-1965 మధ్యకాలంలో రాసిన రెండువందల ఖండికలు రాసి ఎనిమిది సంపుటాలుగా ఖండకావ్యాల పేరుతో వెలువరించారు.
6. **నాటకాలు :-** రుక్మిణీ కళ్యాణం, చిదానంద ప్రభాతం, ధృవవిజయం, వీరాబాయి, తెరచాటు.
7. **జీవిత చరిత్ర :-** క్రీస్తుచరిత్ర.
8. **ఆత్మకథ :-** "నాకథ" అనే పేరుతో ఆత్మకథ మూడు భాగాలుగా రాసుకున్నారు.

యూకేలో, ముఖ్యంగా లండన్ వంటి బహుళసాంస్కృతిక నగరంలో నివసిస్తున్న తెలుగు వలసవాసులకు **తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)** వంటి వేదికలు, జాషువా లాంటి మహనీయుల సాహిత్యాన్ని విదేశీ నేలపై ప్రతిధ్వనింపజేయడం ద్వారా భాషా సంస్కృతులను తరతరాలకు అందించగలవు.

మన మూలాలను మరువకూడదు.

సమానత్వాన్ని ఆచరించాలి.

భాషను, సంస్కృతిని కాపాడాలి

**సంస్కృతి అంటే పండుగలు కాదు — సమానత్వం, గౌరవం, మానవత్వం.**









# PROUD SPONSORS








## నాకు నచ్చిన కథ



# కాకితో కబురు



కౌండిన్య
(రమేష్ కలవల)

**శ్రీ సత్యం శంకరమంచి గారి అమరావతి కథలలో ఒక అనిర్వచనీయమైన కథ 'కాకితో కబురు' ఈ పుస్తకంలోని ఎన్నో అద్భుతమైన కథల మధ్య ఇది నా మనసును ఇంతలా గెలుచుకోవడానికి గల కారణం...**

ఈ అమరావతి కథల సంపుటికి కమనీయమైన ముందు మాట రాసిన శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ గారు ఈ కథ గురించి ప్రస్తావిస్తూ 'కాకితో కబురు' అన్న దానికి రచయిత మేఘసందేశం అంత స్థాయిని కలిపించారు అన్నారు. శంకరమంచి గారి కథలు, కథావస్తువులు, కథలలో పాత్రలు, ఇతివృత్తానికి తగ్గట్టు చేసిన ఊహలు చెప్పడానికి వాక్యాలు చాలవు అనడంలో అతిశయోక్తి లేదు. ఆ కథలకు బాపు గారు వేసిన వర్ణచిత్రాలు ఆ కథలకు అలంకారాలే. ప్రత్యేకంగా ఈ 'కాకితో కబురు' అనే కథకు బాపు గారు వేసిన చిత్రం పదే పదే చూడాలనిపిస్తుంది. రచయితలు ఇలాంటి ఉత్తమశ్రేణి కథలు రాయాలని కలలు కనడం సహజం. తెలుగుదనం ఉట్టిపడుతూ, ప్రపంచ సాహితీ జగత్తులో తెలుగు వారు సగర్వంగా తెప్పుకోదగ్గవి ఈ కథా సంపుటి లోని కథలు. ఇవి పాఠకుల హృదయాలలో చిరకాలంగా నిలిచిపోయే మేటి కథలు.

## జువ్వి, చింతాలు మావ

అంట్లు తోమే పిల్ల పేరు 'జువ్వి'. మానులా పడి ఉండక, మనిషిలా బ్రతకాలని, నవ్వాలని, ఏడవాలని కలలు కంటూ ఉంటుంది. 'సంపాదన లేనోడికి పిల్లనిస్తానా?' అన్న దెప్పిపొడుపులకు రోషం వచ్చి పడవలో వంటవాడిగా చేరిపోయిన మనిషి చింతాలు మావ. అమరావతి ఒడ్డు నెలరోజుల క్రితం విడిచి వెళ్ళిన చింతాలు మావ కోసం జువ్వి ప్రతీ రోజూ నిరీక్షణే, పైగా దూరంగా ఉన్న మావ మీద విరహం. మళ్ళీ 'ఎక్కడ పడవ వొదిలేసి లాంచీలో చేర్తాదో దూరంగా ఉన్న గోదారి వెడిపోతే మావ సూపందదేమోనని' జువ్వి కి దిగులు కూడా పట్టుకుంది. 'తన మెడలో తాళి వేస్తే సక్కంగా వంట చేసి పెట్టేదాన్ని కదా, ఏటి ఖర్మ?' అని జువ్వి అభిప్రాయం.

## జువ్వి నేస్తాలు

చెట్ల మీదుండే కాకులు, కొమ్మ తొర్రల్లో ఉన్న ఉడతలు, చిటారు కొమ్మ ల మీదున్న రామచిలుకలు జువ్వికి నేస్తాలు. దొడ్లోకి రావడం ఆలశ్యం కాకులు వచ్చి వాలతాయి, ఉడతలు పరిగెత్తుకొస్తాయి, రామచిలుకలు రివ్వున వాలతాయి. తోమటానికి తెచ్చిన గిన్నెల్లోంచి ఓ కూరముక్క తొర్రలోంచి తొంగి చూసే ఉడతకు విసురుతుంది, గిన్నెలో అడుగు మెతుకులు తీసి రాయి మీద కాకులకు పెడుతుంది, రాణివాసం పిట్టలైన రామచిలుకలకు ఎంగిలి గిట్టవని వస్తూ వస్తూ ఏరుకొచ్చిన చింతకాయలు ఎగరేస్తుంది. జువ్వి అంట్లు తోము తుంటే తన చుట్టూ తన నేస్తాలు సభ చేసినట్లు చేరతాయి. జువ్వి అంట్లు తోముతూ వాటికి తన వూసంతా వెళ్ళబోసుకుంటుంది.

## జువ్వి వూసు కబుర్లు

జువ్వి అంట్లు ఒక్కొక్కటి తెచ్చి దొడ్లో పడేస్తుంటే కాకులు గెంతుతూ దగ్గరకు వస్తుంటే "ఉండండే! ఒకటే తొందర!" అని విసుక్కుంటుంది వాటిని జువ్వి. అవి వింటాయా? ముక్కు ముక్కు రాసుకుంటూ, రెక్కలు తప తప కొట్టుకుంటూ జువ్వి దగ్గరకు వస్తాయి. జువ్వి రాయి మీద పెట్టిన మెతుకులు కలబడుతూ తింటుంటే "కొట్టుకు చావకండే! ఈ కొద్ది దానికి!" అంటూ మందలిస్తుంది జువ్వి. ఆ అంట్లు తోముతూ తన వూసంతా వెళ్ళబోస్తుంటే ఒక కాకి రాయి మీద, ఇంకోటి గుట్ట మీద, మరొకటి బోర్లించిన గిన్నె మీద చేరి జువ్వి చెప్పినవన్నీ ఆలకిస్తూ ఉంటాయి. జువ్వి 'చింతాలు మావ ఏ రేవులో ఉన్నాదో సూసిరాకుడదంటే?' అని ఓ రోజు, 'ఏయ్! మావ పడవ దొండపాడు రేవు కాదున్నాడేమో? ఎట్టుండాడో చూసి రాకూడదంటే!" అంటూ ఇంకో రోజూ కబుర్లు చెబుతుంటే ఆ కాకులు అంతా తెలిసిపోయినట్లు "ఆలోచిస్తాము" అన్నట్లు ముక్కులతో రెక్కలు గీసుకుంటూ అంటుండటం, ఇంతలో 'జువ్వి, ఎవరితో మాట్లాడుతున్నావు?" అని అమ్మగారడిగిన మాటకు 'ఏం లేదమ్మ! ఈ కాకులు ఒకటే రొధ! హేయ్" అంటూ అదిలించ అంట్లు ఇంట్లో ఇచ్చేయటం మామూలే.

## జువ్వి జాలి గుండె

ఇంటావిడ జువ్వికి ఉప్పులపిండి పెట్టి 'తినవే' అంటే ఆ ఆకు చెత్తో పట్టుకొని ఏడుస్తుంది. తనలానే అంట్లు తోమిన తల్లిని గుర్తుచేసుకుంటుంది. ఇంటి వాళ్ళు ఏమైనా పెడితే జువ్వి తల్లి మొగుడికి తెలియకుండా జువ్వికి పెడితే "అయ్యకో" అంటూ ఏడ్చేది. ఇప్పటికీ అంతే, ఆకు పట్టుకొని ఏడిస్తే 'ఏడుపెందుకే పిచ్చిదానా?' అని ఆ ఇంటావిడ సముదాయించి "మీ అయ్యకు వేరే ఇస్తా నువ్వు తిను" అంటే ముఖం వికసించి నవ్వుకుంటూ ఆకు తీసుకెడుతుంది. తను తీసుకెళ్ళే అన్నం మెతుకుల కోసం తనను విడిచి పెట్టనంటాడు జువ్వి అయ్య. జువ్వి తెచ్చిన అన్నం తింటూ వాణ్ణీ వీణ్ణి దబ్బులడుక్కొని తాగి జువ్విని కొడతాడు. 'తిట్టినా కొట్టినా అయ్య అయ్యే కదా! నేను మావ వెంట వెడిపోతే అయ్యకు దిక్కెవరు అంటుంది' జాలిగండెతోజువ్వి.

## శ్రావణ మాసం శుభగడియలు

కృష్ణ నిండుగా పొంగి పారుతుంటే, కృష్ణ మధ్యలోంచి పడవలు పోలేవు కాబట్టి వొడ్డెమ్మట పోతున్న పడవలు దొడ్లోంచి పోతున్నట్లున్నాయి. తెల్లవారగట్టే వచ్చింది జువ్వి, ఆ రావడం చూసి కాకులు, ఉడతలు, రామచిలుకలు కూడా చుట్టూ చేరాయి. జువ్వి అంట్లు తోముతున్నా ధ్యాసంతా ఆ పడవల మీద పడి, పరుగెత్తి ఒడ్డుకొచ్చిన ప్రతి పడవను చూస్తుంది మావ జాడ కోసం. కాకులన్నీ కావు కావు మంటూ లేచి కృష్ణమ్మ వైపు కెళ్తున్నాయి అంటే చింతాలు మావ పడవస్తుందనమాట. జువ్వి అంట్ల గిన్నెతో పరుగెత్తుకెళ్ళింది. మాసికల తెరచాప పడవ దగ్గర కొస్తోంది. 'అల్లదుగో చింతాలు మావ! చుక్కాని దగ్గర వంట గిన్నెతో చెయ్యూపాడు, జువ్వి అంట్ల గిన్నె ఊపింది. పడవ దగ్గరకొస్తోంది, జువ్వి కళ్ళలో కృష్ణమ్మ ముంచుకొచ్చింది. ఏదో అడగాలన్నా నోట మాటరావడం లేదు జువ్వికి, ఏదో చెప్పాలన్నా చింతాలు మావకు నోరు పెగలడం లేదు. పడవ జువ్విని దాటిపోతోంది. చింతాలు మావ లంకల్లో కోసుకొచ్చిన జామకాయ ఒడ్డు మీదకు విసిరాడు. జువ్వి చెంగున ఎగిరి అందుకొంది. మాసికల తెరచాప దూరమయ్యింది.

## కాకితో కబురు

చింతాలు మావను చూసిన సంబరంతో గెంతుకుంటూ దొడ్లోకి వచ్చి ఒక చేత్తో ప్రేమగా జామకాయ కొరుక్కుతింటుంది. తనింత కొరికి ఇంత ముక్క కాకులకు, మరికొంత ఉడతలకు, మిగిలినది రామచిలుకలకు ఎగరేస్తుంది.

ఇంటావిడ చల్లపిండి పెడితే ఆకు పట్టుకు ఏడిస్తే "మీ అయ్యకు వేరే పెడతాలే" అంటే కళ్ళు తుడుచుకొని మళ్ళీ ఏడ్చింది, ఈ సారి ఏడ్చింది అయ్య కోసం కాదు మావ కోసం.

కళ్ళు తుడుచుకొని చుట్టూ చేరిన కాకులతో "మావ పడవ ధరణికోట రేవు కాదుంటాది. మీరెల్లి నేను మావ కోసం ఏడవలేదని చెప్పండే! నవ్వేనని చెప్పండే!" అంటూ గలగల నవ్వింది జువ్వి.

## కేవలం మూడు పేజీల కథ

'మావ కోసం ఏడవ లేదని చెప్పండే! నవ్వేనని చెప్పండి!' అన్న కథలో చివర వాక్యం చదవగానే గుండెలో గుబులు పుట్టి, కృష్ణవేణి మన కళ్ళలో ఉప్పొంగి మనం నవ్వుతూ ఏడ్వటం సహజం. శ్రీ సత్యం శంకరమంచి గారి రాసిన ఈ కథ కేవలం మూడు పేజీలే దాన్ని విశ్లేషించి రాస్తే ఎన్నో పేజీలు రాయదగ్గ కథ. రచయిత తన శక్తితో కథను గొప్ప స్థాయికి తీసుకువెళ్ళి కథలోని రసానికి రూపం కట్టి, పాఠకులను ఆయన భావాలను అనుభవించేలా చేయటం ఒక గొప్ప కళ. మనసుకు హత్తుకొని కొన్ని సందర్భాలు కరడు కట్టున హృదయాన్ని కూడా ద్రవింపజేసేలా ఈ కథను తీర్చిదిద్దిన శ్రీ సత్యం శంకరమంచి గారికి జోహార్లు. కథలతో పాటు పాఠకులకు ప్రయాణింపజేయిస్తూ, అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందేలా ఓ వంద కథలు ఉన్నాయి ఈ అమరావతి కథల పుస్తకంలో!



# " ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు "



- భవాని కుమారి బెల్లంకొండ
(కలం పేరు "అనుకృతి")

నాకు , నా చిన్నప్పట్నుంచీ ఒక పెద్ద అనుమానం మా అమ్మకు అసలు నా పేరు తెలుసా అని!. .ఎందుకంటే ఆమెకు నా అసలు పేరేమిటో ఎప్పుడూ గుర్తు రాదనుకుంటా.! అసలావిడ పిలిచే పేర్లలో ఒక్కటీ నాదికాదు. ఇప్పుడు నేను చాలా పెద్దవాడిని అయ్యాను కదా, ఫస్ట్ క్లాస్ కి వచ్చానాయే, ఇకనైనా నా అసలు పేరు , అందరూ పిలిచినట్టు "ప్రణవ్ " అని పిలవనే పిలవదు. మళ్ళీ మా అక్కని పేరు తోనే పిలుస్తుంది, నన్ను మాత్రం "కన్నా, చిన్నా, బుజ్జి కన్నా," అబ్బో చాలా పెద్దలిస్ట్ అది, కానీ నేనేమీ తికమకపడను ఎందుకంటే మా ఇంట్లో , మా పెదనాన్న ఇంట్లో, నేనొక్కడినే అబ్బాయిని కాబట్టి.

ఈ రోజు స్కూల్ లేదు. మా నాన్న ఎప్పుడూ ఆఫీస్ రూమ్ లో కూర్చుని రాత్రి,పగలు యేవో ప్లాన్స్ అంట, అవి గీస్తూనే ఉంటాడు. లేకపోతే , కంప్యూటర్ ముందు కూర్చుని యేవో చూస్తుంటాడు.

అదిగో మా అమ్మ పిలుస్తోంది, " కన్నా, నాన్నగారికి ఈమంచి నీళ్ల బాటిల్ ఇచ్చిరామ్మా" అంటూ.

అసలు నా కర్థం కానిదిదే,నన్ను , అక్కని "మీ పనులు మీరు చేసుకోండి. అన్నీ అమ్మ చేయాలంటే ఎలా కుదురుతుంది?" అంటాడు నాన్న. . మా పనులంటే,స్కూల్ నుండి రాగానే షూస్ విప్పి, గుమ్మం బయట షూ రాక్ లో పెట్టెయ్యాలి. సాక్స్ , వైట్ షూస్ విప్పి, మైక్రో వాషింగ్ మిషన్ లో వేసి, ఆరబెట్టుకోవాలి. అన్నం తిన్నాక కంచాలు తీసేసి , సింక్ లో వెయ్యాలి" ఇట్లా చాలా చెబుతాడు. తాను మాత్రం లేచి , ఫ్రిజ్ నుంచి మంచినీళ్లు కూడా తెచ్చుకోడు.

మా నాన్న అంటే నాకు కొంచం భయం. చాలా పొడుగుంటాడు. ఎవరింటికెళ్లినా , తలవంచి లోపలికి వెళతాడు. మా అక్కకి మాత్రం మా నాన్న అంటే అస్సలు భయం లేదు.. మా నాన్న సీరియస్ గా పని చేసుకుంటుంటే, వెళ్లి ఏదో ఒకటి వాగుతుంటుంది. మా నాన్న దాన్ని ఏమీ అనడు. నాకు చాలా పెద్ద అనుమానమే వుంది మా నాన్న మీద , ఆయనకు నా కంటే అక్కంటేనే ఎక్కువిష్టం అని.మేము , చాలా సార్లు మా తాతయ్య ఇంటికి వెళుతుంటాము. ఇప్పుడు మా తాతయ్య లేదు లెండి, మా నానమ్మ , పెదనాన్న, పెద్దమ్మ , ముగ్గురక్కలు వుంటారు. ఇంకా అందరిలోకి నేనే స్పెషల్. ఎందుకంటే మా ఇంట్లో, పెదనాన్న ఇంట్లో నేనొక్కడినే, అదే మా నానమ్మ భాషలో చెప్పాలంటే " మగనలుసు"ని.

మా పెదనాన్న నన్ను చాలా ముద్దు చేస్తాడు. పొలానికి, తోటకి తీసుకెళతాడు. పొలం లో ఏవేవోపండిస్తుంటాడు. ఇంకా ఆయన తోటకెళ్ళామంటే అయిదుగురం ఎక్కని చెట్టు ఉండదు, కోసి , తినని పండు వుండదు. నేను చెట్లెక్కడం నేర్చేసుకున్నా. మా పెదనాన్నకు నేను స్పెషల్ అని చెప్పాగా, " ఒరేయి, రాజా బేటా, ఈ నాలుగు దెయ్యాలకి పెళ్లిళ్లు చేసి పంపాక, వున్న ఆస్తి మొత్తం నీదేరా" అంటూ ముద్దుపెట్టుకుంటాడు.

మా అమ్మ నవ్వుతుంది అంతే ఏమీ మాట్లాడదు.మా నానమ్మ మాత్రం " సర్లే , వీళ్ళ పెళ్లిళ్లు అయ్యాక ఏవన్నా మిగిలితే అప్పుడు చూడొచ్చు" అంటూ నవ్వుతుంది.ఆస్తి అంటే నా కర్థం కాదుకానీ, ఆ పొలం, తోట నాదంటే గొప్పగా ఉంటుంది. మధ్యలో ఈ ముసలమ్మకెందుకో? పెదనాన్న ఇస్తానంటే ఈమెకేమి నొప్పి? అదే అన్నా, పెద్దమ్మతో. ఆ మాటకి మా పెద్దమ్మ ఊరంతా వినబడేలాగా నవ్వి, అందరికీ చెప్పి, ఒకటే నవ్వు. ఆఖరికి మా నాన్న పండక్కి ఇంకా లోపలి రాకముందే చెప్పి పడీ, పడీ నవ్వింది. మా నాన్న ఎప్పుడూకొంచమే నవ్వుతాడు, కానీ...

ఆ రోజు ఆయనకూడా గట్టిగానే నవ్వేశారు.పెద్ద పండగలన్నిటికీ, మా నాన్న ముందు మమ్మల్ని పంపించి, వెనక తను వస్తాడు. ఇంకా మా అమ్మ రేపెళతామనగా , మా నాన్నకి పది కూరలైన చేసి ఫ్రిజ్ లో పెడుతుంది. నాలుగు రోజులకి సరిపడా బట్టలు తీసి పెడుతుంది. ఏమిటేమిటో చెబుతుంది, మా నాన్న నవ్వుతూ "అలాగే, అలాగే" అంటుంటాడు. మా అమ్మ ఏదన్నా మాట్లాడితే మాత్రం బాగానే నవ్వుతాడు.

"ఆయన ఏవన్నా చిన్న పిల్లడా, మనం లేనప్పుడు హోటల్ లో తినొచ్చుగా, నువ్వెందుకు హైరానా పడతావు" అన్నాను.

హైరానా"అనిఅంటే మీకు ఈమాటనాకెలాతెలిసిందనుకుంటున్నారా! మా నాన్న మా అమ్మ హడావిడి చూసి," ఎందుకంత హైరానా పడతావు" అంటుంటే పట్టేసుకున్నా!

తాతయ్య వాళ్ళింటికి వెళ్ళినప్పుడు, పండగలప్పుడు మా అమ్మే మా అక్కలకి బయట బాత్రూమ్ లో తలంటుతుంది. తర్వాత నాకు బావి దగ్గిర పోస్తుంది, కుంకుడుకాయ పులుసుపోసి. నాకు కూడా తలకు పోస్తుంది. దాన్ని " తలంటుకోవడం" అంటారంట.

మా నాయనమ్మ " పనిలో పని, వాడికి కూడా పోసియ్యవే " అని ఆర్డర్ వేస్తుంది. మా నాన్న రెడీ!.

నాకు సరే, మా నాన్నకు కూడా బావి దగ్గరే పోస్తుంది. వీపు రుద్దుతుంది. నా కెందుకో మాతో సమానంగా ఆయనకు తలకు పోయడం ఇష్టం ఉండదు, ఆయన స్టూల్ మీద కూర్చున్న చాలా పొడవుగా అనిపిస్తాడు, అయినా మా అమ్మ అంతే.

అసలీ సంక్రాంతి పండగ వస్తుందంటేనే మాకెంత సంబరమో! దీపావళి, దసరాకి పెదనాన్న వాళ్లంతా మా ఇంటికి వస్తుంటారు. . మా అమ్మ, నాయనమ్మ,పెద్దమ్మ చక్కిలాలు, జంతికలు, అరిసెలు బట్టలుకు, బుట్టలు చేసి పెడతారు. మేము అయిదుగురం తిని పెడతాం.

మా నాన్న మాత్రం పండగ రెండురోజులుందనగా వస్తాడు. నాన్న అంత పొడుగుంటాడా, మా పెదనాన్న మా నాన్నని "ఒరేయి , మధూ" అంటూ మాట్లాడతాడు. మా నాన్న పెద్ద సివిల్ ఇంజినీరని అలా "ఒరేయి" అని పిలవకూడదని మా పెదనాన్నకి తెలియదేమో!ఈసారి సంక్రాంతికి నాన్న అమ్మని "ఈ సారికి వెళ్ళక పోతేనేం" అంటున్నాడు. కానీ అమ్మ "పిల్లలు సరదా పడతారుకదా, అక్కడికి వెళితే" అన్నది. నాన్న చివరికి ఒప్పుకున్నారు. ఈసారి మాత్రం అమ్మని అస్సలు "హైరానా" పడనీయలేదు, అంటే వంటేమీ చేయనివ్వలేదు. కారు ఎక్కినదగ్గరినించీ " జాగ్రత్త,జాగ్రత్త" అని చెబుతూనే వున్నారు నాన్న.

"మీరు వేళకు తినండి, త్వరగా వచ్చేయండి" అని అమ్మ చెబుతూనే వున్నది. సరిపోయింది ఇద్దరికీ, వినీ, వినీ నాకు విసుగు పుట్టింది.మా అక్కకేమీ చెప్పలేదు కానీ, నన్ను మాత్రం "ఒరేయి, రౌడీ వెధవా, అదివరకులా అమ్మ మీద పడకు, వూరికే సతాయించకు" అంటూ పదిసార్లు చెప్పాడు,ఇలాంటి మాటలు నేను లెక్క చేయను, "మా అమ్మ , నా ఇష్టం" అనుకున్నా లోపల.

ఇంటికెళ్ళామో, లేదో అరుగుమీద కూర్చున్న పెదనాన్న, "ఆరోగ్యం ఎలావుందీ తల్లీ" అన్నాడు. ఇంక అంతే! అంతా వరసగా అలాంటి మాటలే అన్నీ. మా అమ్మ ఇదివరకులా వెంటనే వంటింట్లోకి వెళ్లకుండా గదిలోకి వెళ్లి పడుకుంది. " అమ్మనెందుకు అంతా అలా అడుగుతున్నారు" అనిఆలోచించా, అమ్మని పరీక్షగా చూసా. అమ్మ పొట్ట ఎత్తుగా వుంది, 'అందుకేనా అందరూ అలా అడుగుతున్నారు' అనుకున్నా.

ఈ సారి అమ్మ ఎవరికీ తలంటలేదు.నాన్న వచ్చాడు. నాకు తలంటుతానని బావిదగ్గరకు వెళ్ళబోయింది , మా నానమ్మ అమ్మని కోప్పడింది, పెద్దమ్మ పోసింది నాకేమీ నచ్చలా, మా అమ్మలా నన్ను ముద్దుచేస్తూ , తలంటలా. మా అమ్మయితే "లింగుల, లింగుల జుత్తులమ్మా నా కన్నయ్యకి" అంటూ నెమ్మదిగా నీళ్లు పోస్తుంది.అమ్మ పెరటి గుమ్మం దగ్గిర నుంచుని నన్నే చూస్తున్నది. నేను పట్టించుకోలేదు, అమ్మ తల తుడుద్దామని వచ్చింది కానీ, నేను పెద్దక్క దగ్గిరికి వెళ్లి తల తుడవమన్నా.మర్నాడు ఇల్లంతా ఒకటే హడావిడి. నాన్న కూడా వచ్చేసారుగా, అందుకేనేమో అనుకున్నా. మా అమ్మని హాల్లో కూర్చో బెట్టారు. అమ్మ ఎప్పట్లా లేదు, చేతులనిండా బోల్డు గాజులేశారు. నాన్న కూడా వేశారు. అందరూ, అంటే చానా మంది ఆడాళ్ళు వచ్చారుగా, అమ్మ మొహం నిండా కుంకుమ మెత్తారు. అమ్మ, అమ్మలా లేదు.

అందరూ నన్ను పట్టుకొని,"ఒరేయ్, నీకు చెల్లి కావాలా, తమ్ముడు కావాలా" అని అడగటం మొదలెట్టారు. అదేదో "జామపండు కావాలా, మామిడి పండు కావాలా" అని అడిగినట్టు.

అంత సందట్లోనూ అమ్మ నాకేసి చూస్తూ, దగ్గరికి రమ్మని పిలుస్తూనే వున్నది. నాకేమిటో, ఏవీ బాగోలేదు, మా అక్కలు మాత్రం పట్టులంగాలు వేసుకుని తెగ హడావిడి పడుతున్నారు. నాకు యమా చిరాకేసింది, పదకొండింటికి పెదనాన్న తోటకి పోతుంటే, నేను వెంటపడి పోయా!

మళ్ళీ రెండింటికి ఇంటికెళ్ళాము, అప్పటికి గోలంతా తగ్గింది. అమ్మ ఇప్పుడు పాత అమ్మలా వుంది. నన్ను చూడగానే" దగ్గరికి రమ్మని "ఎక్కడికి వెళ్లిపోయావురా చిట్టితండ్రీ,వెళ్లి అన్నం తిను'అన్నది. అంటే తను తినిపించదన్నమాట" నేను పోయి పెదనాన్న పక్కనకూర్చుని, సీరియస్ గా అన్నం తినేసాను.తను తినిపించక పోతే నేను తినలేనని అనుకుంటుందేమో! వూరినించి వచ్చాక మళ్ళీ స్కూలుకెళుతున్నా. వూరినించి నాయనమ్మ, నరసమ్మ అన్నావిడ వచ్చారు. అమ్మ ఇప్పుడు ఏ పనీ చేయటం లేదు,అంత పొట్ట ఉంటే, ఎవరు మాత్రం ఏం పనిచేస్తారు? అనుకున్నా. అమ్మ దగ్గరికి రమ్మని పిలుస్తూనే వున్నది.

ఒక ఆదివారం నేను లేచేసరికి ఇల్లంతా హడావిడిగా వుంది. అందరూ ఏడుపు మొహాలేసుకుని కూర్చునున్నారు. అమ్మ నన్ను దగ్గరికి రమ్మని, నేను వెళ్ళగానే గట్టిగా పట్టుకుని ఏడవసాగింది. తర్వాత అక్కని కూడా ఇంకోచేత్తో దగ్గరికి తీసుకుని ఏడవసాగింది.

నాన్న వచ్చి,"యశో , ఏమిటిది? నీకేమీ కాదు, ఏడవకు, పిల్లలు బెదురుతారు" అన్నారు

" కాదండీ, నాకేమైనా అయితే పిల్లలని జాగ్రత్తగా చూసుకోండి"అంటూ ఏడవసాగింది.'ముందా ఏడుపాపు'"అంటూ కోప్పడ్డాడునాన్న. అమ్మని హాస్పిటల్ కి తీసుకెళ్లారు. పెద్దమ్మ అక్కలతో వచ్చింది. వాళ్ళతో నేనూ వెళ్ళాను. లోపలికి వెళ్లిన మా అక్క పరిగెట్టుకుంటూ వచ్చి, "ఒరేయ్ , తమ్ముడూ, మనకో బుల్లి తమ్ముడు పుట్టాడురా, రా, చూద్దువుకానీ" అంటూ లోపలికి లాక్కెళ్ళింది.

అమ్మ కళ్ళుమూసుకొని వున్నది. నేను వుయ్యాలలోకి తొంగి చూసాను. ఎర్రగా వున్నాడు, నేను గిరుక్కున వెనక్కితిరిగి, అందరూ పిలుస్తున్నా లెక్క చేయకుండా పరుగెత్తుకుంటూ వెళ్ళి, అక్కడ గార్డెన్లో బెంచీ మీద కూర్చున్నాను. నాన్న నా వెనకే వచ్చాడు,"ఎలా వున్నాడురా తమ్ముడు?' నాన్న నవ్వుతూ అడుగుతుంటే నాకు చికాకు వేసింది. " ఏం బాగోలేదు, పెదనాన్న బండ కింద చూపించిన ఎర్రతేలులా వున్నాడు" అన్నా.

అమ్మ ఇంటికొచ్చాక , నేనెప్పుడూ ఆ గదిలోకి వెళ్లినా వాడు "పుచ్చు"పుచ్చు" అంటూ ఒకటే పాలు తాగుతున్నాడు. ఓ రోజు అమ్మ ఒళ్ళో తమ్ముడు లేడు, అమ్మ నన్ను గట్టిగా పట్టుకొని ,ముద్దుపెట్టుకుంటూ , "ఎందుకురా ఈ అమ్మ మీద కోపమా? " అంటూ ఏడవసాగింది. " నాన్న వచ్చారు లోపలికి . అమ్మ ఏడుపు చూసి,"ఎందుకలా ఏడుస్తావు? అంటూ నెమ్మదిగా ఏదో మాట్లాడుతున్నాడు.అమ్మ నెమ్మదిగా ఏడుస్తూ అంటున్నది" నేను పిల్లలు వద్దన్నా, ఇప్పుడు చూడండి, వాడు ఎలా దూర, దూరంగా ఉంటున్నాడో!

వింటున్న నాకు ఒక్క ముక్క కూడా అర్థం కాలేదు కానీ, అమ్మ నా కోసం ఏడుస్తున్నదని మాత్రం అర్థం అయ్యింది. పిల్లిలా గదిలోకి వెళ్లాను. , అమ్మ నన్ను గట్టిగా పట్టుకుని, ఏడుస్తూనే ముద్దు పెట్టుకోవటం మొదలెట్టింది, నేను అమ్మ ఒళ్ళో , నాన్న తమ్ముడిని నా ఒళ్ళో పడుకోబెట్టాడు. వాడిప్పుడు నాకు ఎర్ర తేలులా అనిపించలేదు, "లింగుల,లింగుల జుత్తుతో" అచ్చం నాలానే వున్నాడు.
(సమాప్తం )

